# విశాల భారతి


18-12-2025

తెలుగు దినపత్రిక

www.vishalabharati.com
epaper.vishalabharati.com

గురువారం, హైదరాబాద్ సంపుటి:3 సంచిక: 348


## డివిజన్ల వివరాలు బహిర్గతం చేయండి



- జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజన పిటిషన్లపై హైకోర్టు విచారణ
- విభజనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ ముగిసింది
- డివిజన్ల వారీగా జనాభా వివరాలు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది
- డివిజన్ల విభజనపై అధికారిక మ్యాప్ కూడా ఇవ్వాలని సూచించింది
- 24 గంటల్లోగా పిటిషనర్లకు వివరాలు ఇవ్వాలని ఆదేశాలు
- పునర్విభజనపై దాఖలైన పిటిషన్లపై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది

02

# పల్లెపోరులో కాంగ్రెస్ జోరు..!

### రాష్ట్రంలో ముగిసిన మూడో విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్

- ఈ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ మద్దతుదారులు పైచేయి సాధించారు
- మొత్తం 182మండలాల్లోని ఈ ఎన్నికలు జరిగాయి
- 394ఏకగ్రీవం కాగా, వార్డులు 7,916ఏకగ్రీవం అయ్యాయి
- ఆఖరివిడతలో 53, 06,401మంది ఓటర్లు ఉన్నారు
- సంగారెడ్డిలో ఒక్క ఓటుతో సర్పంచి అభ్యర్థికి విజయం వరించింది
- ఈనెల 22న పదవీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు
- బీఆర్ఎస్ పార్టీ 25 శాతం పంచాయతీలను గెలుచుకుంది

03




## కలిసి సాగుదాం..!

- ఇథియోపియాలో ప్రధాని మోడీకి అరుదైన గౌరవం
- ప్రధాని మోడీకి ప్రత్యేక గౌరవాన్ని కనుపరిచారు
- ఇథియోపియా నేతలంతా ఘనంగా స్వాగతం పలికారు
- మోడీని గ్రేట్ ఆనర్ నిషాన్ ఆఫ్ ఇథియోపియాతో సత్కరించింది
- ఇథియోపియా పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగించారు
- జోర్డాన్‌లో కూడా ప్రధాని మోడీకి ఆత్మీయ ఆతిథ్యం లభించింది



**విశాలభారతి, నేషనల్:**

ఇథియోపియాలో ప్రధాని మోడీకి అరుదైన గౌరవం లభించింది. తొలిసారి ఇథియోపియాలో పర్యటించిన ప్రధాని మోడీకి ప్రత్యేక గౌరవాన్ని కనుపరిచారు. ఆద్యంతం ఇథియోపియా నేతలంతా ఘనంగా స్వాగతం పలికారు. అంతేకాకుండా మోడీకి అపూర్వ గౌరవం లభించింది. ఇథియోపియా ప్రభుత్వం దేశ అత్యున్నత పురస్కారం ''గ్రేట్ ఆనర్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా'తో సత్కరించింది. ఇందుకు సంబంధించిన ఫొటోలను ప్రధాని మోడీ సోషల్ మీడియాలో పంచుకున్నారు. రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో ఇరు దేశాల సంబంధాలు కొత్త మైలురాయికి చేరుకున్న సమయంలో ఈ పురస్కారం రావడం విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాని మోదీ, ఈ గౌరవాన్ని తాను వ్యక్తిగతంగా స్వీకరించడం లేదని, 140 కోట్ల మంది భారతీయులకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రపంచంలోని అత్యంత పురాతన నాగరికతలలో ఒకటైన ఇథియోపియా నుంచి ఈ పురస్కారం అందుకోవడం నాకు గర్వకారణం. ఇది భారత ప్రజలపై ప్రపంచం చూపుతున్న విశ్వాసానికి నిదర్శనం అని ఆయన అన్నారు. అలాగే, తన స్నేహితుడు, సోదరుడిలాంటి ఇథియోపియా ప్రధాని అబే అహ్మద్ ఆహ్వానం మేరకు ఈ దేశానికి రావడం ఆనందంగా ఉందని మోదీ పేర్కొన్నారు. ఈ పర్యటనలో మరో కీలక నిర్ణయం కూడా తీసుకున్నారు. ఇక బుధవారం ఇథియోపియా పార్లమెంటును ఉద్దేశించి మోడీ ప్రసంగించారు. ఇందుకు సంబంధించిన ఫోటోలను కూడా మోడీ పంచుకున్నారు. 'నాకు చాలా గౌరవంగా అనిపించింది. ఇథియోపియా గొప్ప చరిత్ర, సంస్కృతి, స్ఫూర్తిలోతైన గౌరవం. ప్రశంసలు ప్రేరేపించాయి. ఉమ్మడి విలువలు, పరస్పర విశ్వాసం, శాంతి, అభివృద్ధి. సహకారం కోసం ఉమ్మడి దృక్పథంతో మన భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి భారతదేశం నిబద్ధతను నేను తెలియజేసాను. ఇథియోపియా పార్లమెంటులో ప్రసంగం తర్వాత ఆ దేశ మంత్రులు, పార్లమెంటు సభ్యులతో సంభాషించడం నాకు చాలా ఆనందంగా ఉంది.'''అంటూ మోడీ రాసుకొచ్చారు.

మిగతా 2లో..


## ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ స్వీట్ షాక్..!

- కొంత కాలంగా వివాదంగా ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం
- దీనిపై అసెంబ్లీ స్పీకర్ ప్రసాదరావు కీలక ఉత్తర్వులు జారీ
- ఐదుగురు ఎమ్మెల్యేలు ఫిరాయించలేదని స్పష్టం చేశారు
- వారంతా బీఆర్ఎస్‌లోనే కానసాగుతున్నారని వెల్లడించారు
- ఎక్కడావారు పార్టీ మారినట్టుగా రుజువులు లేవన్నారు
- వారి అనర్హత పిటిషన్లను కొట్టి వేస్తున్నట్టు తెలిపారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో గత కొంత కాలంగా రాజకీయ వివాదంగా మారిన జంపింగ్ ఎమ్మెల్యేల వ్యవహారంపై అసెంబ్లీ స్పీకర్ ప్రసాదరావు కీలక ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ మారారని ఆరోపణలు ఎదుర్కొంటున్న పది మందిలో ఐదుగురు ఎమ్మెల్యేలు.. అలా చేయలేదని.. వారంతా బీఆర్ ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ప్రసాదరావు కీలక ఉత్తర్వు లు ఇచ్చారు. అదే సమయంలో ఆ ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను ఆయన కొట్టివేశారు. వీరిని అన్ని కోణాల్లోనూ విచారించామని.. ఎక్కడావారు పార్టీ మారినట్టుగా రుజువులు లేవన్నారు. ఈ నేపథ్యంలోనే వారి అనర్హత పిటిషన్లను కొట్టి వేస్తున్నట్టు తెలిపారు. గత 2023 ఎన్నికల తర్వాత.. బీఆర్ ఎస్ పార్టీ ఓడిపోయింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అయితే.. బీఆర్ ఎస్ తరఫున విజయం దక్కించుకున్న పది మంది ఎమ్మెల్యేలు..

మిగతా 3లో..



## ఉగ్రవాదుల అడ్డాగా ఓవైసీ గడ్డ

- సిడ్నీలోని ఉగ్రవాద కాల్పుల ఘటనకు హైదరాబాద్ కనెక్షన్
- ఈ ఘటన రాజకీయంగానూ అలజడి రగిలిస్తోంది
- రాజాసింగ్ సీఎం రేవంత్‌రెడ్డికి హెచ్చరికలు చేశారు
- ఉగ్రవాదం విషయంలో కఠినంగా వ్యవహరించాలన్నారు
- భారీ మూల్యం చెల్లించుకోవలసి వస్తుందన్నారు
- ఎక్కడ ఉగ్రదాడి జరిగినా మూలాలు హైదరాబాద్‌తోనే
- ఓవైసీతో దోస్తీ మంచిది కాదని సీఎంకి సూచించారు

02

## మూడో డిస్కంకు పచ్చజెండా

- కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది
- మూడవ డిస్కం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు
- విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం కానుంది

02




## ఇది సరికాదు సార్

- మాజీ మంత్రి హరీష్‌రావు ప్రభుత్వంపై మండిపడ్డారు
- ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ నిర్ణయాన్ని తప్పుబట్టారు
- కాంగ్రెస్ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడిందని ఆరోపించారు
- రాజ్యాంగాన్ని కాలరాయడమేనని ప్రకటించారు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రంగా స్పందించారు
- స్పీకర్ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు
- రాజ్యాంగ హత్య, ప్రజాస్వామ్య హత్య అని అభివర్ణించారు

02





## పాలకుర్తిలో జోరు తగ్గిన కాంగ్రెస్

- పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ కొత్త రాజకీయం
- సొంత పార్టీ నుంచే నిరసన సెగలు
- ఎన్నికల ఫలితాలు వరుస షాకులను ఇస్తున్నాయి
- గత రెండు విడతల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఓటమి
- తాజాగా మూడో విడతలోనూ అదే సీన్ రిపీట్ అయ్యింది
- దేవరుప్పల మేజర్ పంచాయతీలోగట్టి ఎదురుదెబ్బ తగిలింది
- పార్టీని వ్యతిరేకిస్తూ రెబల్స్ బరిలోకి దిగి విజయాలు సాధించారు

03

# డివిజన్ల వివరాలు బహిర్గతం చేయండి

- జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజన పిటిషన్లపై హైకోర్టు విచారణ
- విభజనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ ముగిసింది
- డివిజన్ల వారీగా జనాభా వివరాలు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది
- డివిజన్ల విభజనపై అధికారిక మ్యాప్ కూడా ఇవ్వాలని సూచించింది
- 24 గంటల్లోగా పిటిషనర్లకు వివరాలు ఇవ్వాలని ఆదేశాలు
- పునర్విభజనపై దాఖలైన పిటిషన్లపై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజన పిటిషన్లపై హైకోర్టు విచారణను ముగించింది. విభజనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ ముగిసింది. డివిజన్ల వారీగా జనాభా వివరాలు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. డివిజన్ల విభజనపై అధికారిక మ్యాప్ కూడా ఇవ్వాలని సూచించింది. 24 గంటల్లోగా పిటిషనర్లకు వివరాలు ఇవ్వాలని జీహెచ్ఎంసీకి ఆదేశాలిచ్చింది. ఈ వివరాలు ఇచ్చాక రెండు రోజుల్లోపు పిటిషనర్లు అభ్యంతరాలను తెలపాలని హైకోర్టు ఆదేశించింది. జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనపై దాఖలైన పిటిషన్లపై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనలో నిబంధనలు పాటించలేదంటూ హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. భౌగోళిక అంశాలు పరిగణనలోకి తీసుకోలేదని, ఒక డివిజన్ మరో డివిజన్ మధ్య జనాభాలో తేడా 10 శాతం కంటే ఎక్కువ ఉండొద్దని చట్టం చెబుతున్నా అధికారులు పట్టించుకోలేదని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పునర్విభజనకి చెందిన మ్యాపులను సైతం పబ్లిక్ డొమైన్ లో పెట్టలేదని వాదించారు. లంగర్‌హౌజ్‌తో పాటు శాలిబండ డివిజన్ పునర్విభజనపై జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి విచారణ చేపట్టారు. హడావిడిగా డివిజన్ల పునర్విభజన చేశారని అందులో శాస్త్రీయత లోపించిందని పిటిషనర్ పేర్కొన్నారు. మేయర్, కార్పొరేటర్లకి డివిజన్ల పునర్విభజనపై కనీస సమాచారం లేదన్నారు. కొత్త డివిజన్లకు సంబంధించిన జనాభా వివరాలను జీహెచ్ఎంసీ అధికారులు రహస్యంగా ఉంచుతున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. జీహెచ్ఎంసీ తరఫున వాదనలు వినిపించిన అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి పాలనా సౌలభ్యం కోసమే పరిధి పెంచారని వాదించారు.

జనాభా, మ్యాప్ వంటి విషయాలపై కార్పొరేటర్లకు సమాచారం ఇచ్చినట్లు అడ్వకేట్ జనరల్ పేర్కొన్నారు. పాలనాపరమైన ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని పబ్లిక్ డొమైన్‌లో పెట్టలేదన్నారు. ఆ సమయంలో జోక్యం చేసుకున్న న్యాయమూర్తి మ్యాప్ , జనాభా వివరాలను పిటిషనర్లకి ఇవ్వకపోతే ఎక్కడి నుంచి సమాచారం సేకరిస్తామని ఏజీని ప్రశ్నించారు. డివిజన్ల పునర్విభజనపై ఇప్పటికే 3వేలకు పైగా అభ్యంతరాలు వచ్చాయని అవన్నీ ఒకే తరహాలో ఉన్నాయని ఏజీ తెలిపారు. ఆ విషయంపై పిటిషనర్లు ఇప్పటికే ఫిర్యాదు చేశారని వాదించారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది.

జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజన శాస్త్రీయంగా జరపాలని మంగళవారం కాంగ్రెస్ కార్పొరేటర్లు విజ్ఞప్తి చేశారు. డివిజన్ల పునర్విభజనలో తమ అభిప్రాయాలను తీసుకోవాలని కోరిన కాంగ్రెస్ కార్పొరేటర్లు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో కాంగ్రెస్ కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు సమావేశమయ్యారు. డివిజన్ల పురనర్విభజనలో తమ అభిప్రాయాలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. జీహెచ్ఎంసీ డివిజన్ల సరిహద్దులపై మార్కింగ్ చేసి వినతిపత్రం ఇచ్చామన్న ఎమ్మెల్యేలు దానం నాగేందర్, అరికెపూడి గాంధీ ఏ ప్రాతిపదికన విలీనం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మేయర్ అధ్యక్షతన జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం : మంగళవారం మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన జీహెచ్ఎంసీ ప్రత్యేక కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డీలిమిటేషన్ ప్రిలిమినరీ నోటిఫికేషన్‌ను అధికారులు సభలో ప్రవేశపెట్టారు. డివిజన్ల విభజన ఏ ప్రాతిపదికన చేశారో తెలియట్లేదని అసహనం వ్యక్తం చేశారు. వార్డుల పునర్విభజనపై తమకు ఎలాంటి సమాచారం లేదని సభ్యులు వాపోయారు. గతంలో కూడా ఇలాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయని చెప్పారు. విలీనం శాస్త్రీయంగా జరిగిందా? లేదా? అనే ఆవేదన అందరిలోనూ ఉందన్నారు. అభ్యంతరాల స్వీకరణకు ఈనెల 17న(ఇవాళే) చివరి తేదీగా ప్రకటించడం సరికాదని, సమయం పెంచాలన్నారు. వార్డుల విభజనపై నగర మేయర్‌కు కూడా తెలియదని వాపోయారు. జీహెచ్ఎంసీ కౌన్సిల్‌లో ఒక్కో పార్టీ విభిన్నంగా స్పందించాయి.

# కలిసి 'సాగు'దాం..!

**( మొదటిపేజీ తరువాయి )**



'ఇథియోపియా సింహాలకు నిలయం. నా స్వస్థలం గుజరాత్ కూడా సింహాలకు నిలయమే. అందుకే నాకు ఇక్కడ ఉంటే సొంతింట్లో ఉన్న భావన కలుగుతోంది. ఈ దేశంతో భారత్‌కు సత్సంబంధాలున్నాయి. ఇరు దేశాల జాతీయ గీతాలు ప్రజల్లో మాతృభూమి పట్ల గర్వాన్ని, ప్రేమను, దేశభక్తిని ప్రేరేపిస్తాయి' అని ప్రధాని తెలిపారు. భారతదేశంలోని 1.4 బిలియన్ల ప్రజల తరపున ఆ దేశానికి స్నేహపూర్వక సోదరభావ శుభాకాంక్షలు తెలిపారు. ఇక ఈ పర్యటనలో ప్రధాని మోదీకి అపూర్వ గౌరవం లభించింది. ఇథియోపియా ప్రభుత్వం ఆయనకు దేశ అత్యున్నత పురస్కారం 'గ్రేట్ ఆనర్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా'తో సత్కరించింది. అదిస్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్లో జరిగిన ఒక కార్యక్రమంలో ఇథియోపియా ప్రధాని డాక్టర్ అబి అహ్మద్ అలీ ఆయనను అవార్డుతో సత్కరించారు.


వచ్చే ఐదేళ్లలో భారత్‌జోర్డాన్ ద్వైపాక్షిక వాణిజ్య బంధం విలువ రెట్టింపై 500 కోట్ల డాలర్ల స్థాయికి చేరుకుంటుందని ఆశాభావం ప్రధాని మోదీ వ్యక్తంచేశారు. భారత ఆర్థిక పురోగతిలో పాలుపంచుకొని లబ్ధి పొందాల్సిందిగా జోర్డాన్ వాణిజ్య సంస్థలకు ఆయన ఆహ్వానం పలికారు. జోర్డాన్ రాజు అబ్దుల్లా2తో కలిసి ద్వైపాక్షిక వాణిజ్య వేదికపై ప్రసంగించారు. యువరాజు హుసేన్‌తోపాటు జోర్డాన్ వాణిజ్య, పరిశ్రమల శాఖల మంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

భారత్-ఇథియోపియా ద్వైపాక్షిక సంబంధాలను 'వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి పెంచుతున్నట్లు ఇరు దేశాలు సంయుక్తంగా ప్రకటించాయి. విద్య, ఆరోగ్యం, వాణిజ్యం, సాంకేతికత వంటి రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించనున్నట్లు స్పష్టం చేశాయి. వందేళ్లకు పైగా భారతీయ ఉపాధ్యాయులు ఇథియోపియా అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని, విద్యే ఇరు దేశాల మధ్య బలమైన బంధానికి పునాది వేసిందని మోదీ గుర్తు చేశారు. ఇదిలా ఉండగా, ప్రధాని మోదీకి లభించిన 28వ అత్యున్నత విదేశీ పురస్కారం ఇదే కావడం గమనార్హం. ప్రపంచవ్యాప్తంగా భారత్ ప్రతిష్ఠ పెరుగుతున్నదానికి, మోదీ నాయకత్వానికి ఇది మరో స్పష్టమైన నిదర్శనంగా రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఇక అంతకముందు జోర్డాన్‌లో కూడా ప్రధాని మోడీకి ఆత్మీయ ఆతిథ్యం లభించింది. యువరాజు అల్ హుసేన్ బిన్ అబ్దుల్లా2తో కలిసి తిరిగారు. స్వయంగా కారు నడుపుతూ మోదీని చారిత్రక జోర్డాన్ మ్యూజియానికి తీసుకెళ్లారు.

# ఇది సరికాదు సార్

- మాజీ మంత్రి హరీష్‌రావు ప్రభుత్వంపై మండిపడ్డారు
- ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ నిర్ణయాన్ని తప్పుబట్టారు
- కాంగ్రెస్ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడిందని ఆరోపించారు
- రాజ్యాంగాన్ని కాలరాయడమేనని ప్రకటించారు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రంగా స్పందించారు
- స్పీకర్ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు
- రాజ్యాంగ హత్య, ప్రజాస్వామ్య హత్య అని అభివర్ణించారు





**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**


ప్రజాస్వామ్య సూత్రాలను తీవ్రంగా దెబ్బతీసిన ఈ ఘటనలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడిందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. రాజ్యాంగం స్పష్టంగా చెప్పిన పార్టీ ఫిరాయింపు నియమాలను పూర్తిగా పక్కనపెట్టి స్పీకర్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం రాజ్యాంగాన్ని కాలరాయడమేనని ప్రకటించారు. బహిరంగంగా పార్టీ ఫిరాయించినా ఆధారాలేవు అని చెప్పడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు నిస్సిగ్గుగా పట్టపగలు కాంగ్రెస్ పార్టీలో చేరినా కూడా సరైన ఆధారాలు లేవని తెలంగాణ స్పీకర్ అనర్హత పిటిషన్‌ను తిరస్కరించడంపై మాజీ మంత్రి హరీశ్ రావు స్పందించారు. రాహుల్ గాంధీ "సేవ్ ది కానిస్టిట్యూషన్" నినాదం తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఇచ్చిన తీర్పుతో నేడు పూర్తిగా బహిర్గతమైందని మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు. రాజకీయ లబ్ధి కోసం రాజ్యాంగ సంస్థలను కూడా దిగజార్చడం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందని ప్రకటించారు. ప్రజాస్వామ్య సూత్రాలను తీవ్రంగా దెబ్బతీసిన ఈ ఘటనలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడిందని హరీశ్ రావు విమర్శించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో రాజ్యాంగం స్పష్టంగా నిర్దేశించిన యాంటీడిఫెక్షన్ నియమాలను పూర్తిగా పక్కన పెట్టి అధికార పార్టీకి అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం రాజ్యాంగాన్ని కాలరాయడమేనని మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు. 'ఢిల్లీలో రాజ్యాంగ నైతికతపై గొప్ప ఉపన్యాసాలు ఇస్తూ.. తెలంగాణలో మాత్రం అదే రాజ్యాంగాన్ని నిర్లజ్జగా ధిక్కరించడం కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ నిజస్వరూపం' అని కౌంటర్ ఇచ్చారు. 'సేవ్ ది కానిస్టిట్యూషన్ నినాదం మాటలకే పరిమితమై, ఆచరణలో రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారు. ఇది ఎంతో సిగ్గుచేటు. ప్రజాస్వామ్యానికి చెరగని మచ్చ' అని మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు. స్పీకర్ తీసుకున్న నిర్ణయం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని మాజీ ఎంపీ బోయనపల్లి వినోద్ కుమార్ ప్రకటించారు. స్వయంగా ఎమ్మెల్యేలు నియోజకవర్గంలో అభివృద్ధి కోసం పార్టీ మారినట్లు చెప్పినా.. స్పీకర్ మాత్రం పార్టీ మారలేదని చెప్పడం ఎంత వరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. 10వ షెడ్యూల్‌లో రాజ్యాంగ సవరణ చేయాలని.. పార్లమెంట్‌లో వెంటనే పార్టీ పిరాయింపులపై ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. 'స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇచ్చిన తీర్పు సోనియా గాంధీ భర్త రాజీవ్ గాంధీ తెచ్చిన చట్టం పనికిమాలిన చట్టంగా తేల్చారు. రాజీవ్ గాంధీ తెచ్చిన పార్టీ పిరాయింపుల చట్టం 10వ షెడ్యూల్‌ను పనికిమాలిన చట్టంగా స్పీకర్, ఇదే కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలకు చెప్పింది' అని మాజీ ఎంపీ వినోద్ కుమార్ తెలిపారు. పార్టీ పిరాయించవచ్చు.. స్పీకర్ దగ్గర పార్టీ ఫిరాయించలేదని చెప్తే సరిపోతుందని ఇవాళ స్పీకర్ ప్రసాద్ తీర్పు ఇచ్చారని వెల్లడించారు. 'పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని స్పీకర్ నీరుగార్చారు. పార్టీ ఫిరాయింపుల చట్టం పనికిమాలిన చట్టం కాంగ్రెస్ పార్టీ చెప్పింది. కాంగ్రెస్ పార్టీ తెచ్చిన చట్టాన్ని కాంగ్రెస్ పార్టీ చంపేసింది' అని మాజీ ఎంపీ వినోద్ కుమార్ మండిపడ్డారు.

తెలంగాణలో పార్టీ ఫిరాయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వ్యవహారంపై శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీసుకున్న నిర్ణయంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తీవ్రంగా స్పందించారు. స్పీకర్ తీసుకున్న ఈ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని, ఇది ముమ్మాటికీ "రాజ్యాంగ హత్య, ప్రజాస్వామ్య హత్య" అని ఆయన అభివర్ణించారు. రాజ్యాంగాన్ని కాపాడు తామని నిరంతరం ప్రగల్భాలు పలికే కాంగ్రెస్ పార్టీ, చివరకు రాజ్యాంగబద్ధమైన స్పీకర్ వ్యవస్థను కూడా ప్రభావితం చేసి తప్పుడు నిర్ణయం వచ్చేలా చేసిందని ఆరోపించారు.

పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అయినప్పటికీ, ఈరోజు అదే పార్టీ ఆ చట్టానికి కనీస గౌరవం ఇవ్వకుండా వ్యవహరిస్తోందని రాంచందర్ రావు మండిపడ్డారు. చేతుల్లో రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకుని దేశమంతా పర్యటిస్తున్న రాహుల్ గాంధీ లాంటి నాయకులే, రాజ్యాంగ విలువలపై దాడి చేస్తున్నారని విమర్శించారు. స్పీకర్ పదవి అనేది స్వతంత్రంగా, పక్షపాతం లేకుండా పని చేయాల్సిన అత్యున్నత పదవి అని, కానీ ప్రస్తుత నిర్ణయం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా మిగిలిపోతుందని పేర్కొన్నారు.

# మూడో డిస్కంకు పచ్చజెండా

- కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది
- మూడవ డిస్కం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు
- విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం కానుంది
- ప్రస్తుతం ఉన్న రెండు డిస్కంల పరిధి చాలా ఎక్కువగా ఉంది
- విద్యుత్ డిమాండ్ భారీగా పెరగడం వల్ల ఈ నిర్ణయం
- సంక్షేమ పథకాలతో డిస్కంలపై ఆర్థిక భారం పెరిగింగి
- గత మంత్రిమండలిలో ప్రభుత్వం కీలక నిర్ణయాలు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న రెండు విద్యుత్ పంపిణీ సంస్థలకు అదనంగా మూడవ డిస్కం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న రెండు డిస్కంల పరిధి చాలా ఎక్కువగా ఉండటం, విద్యుత్ డిమాండ్ భారీగా పెరగడం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయం, పేదల గృహాలకు 200 యూనిట్లు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాల నిర్వహణతో డిస్కంలపై పెరిగిన ఆర్థిక భారంతో పాటు ప్రభుత్వ విద్యుత్ రంగాన్ని సంస్కరించడం మూడో డిస్కం ముఖ్య ఉద్దేశం అని తెలుస్తుంది. ప్రస్తుతం తెలంగాణలో ఉన్న సదరన్, నార్తర్న్ డిస్కమ్స్ తో పాటు ఈ కొత్త డిస్కం పనిచేయనుంది. ఈ నిర్ణయం వల్ల విద్యుత్ పంపిణీ వ్యవస్థలో ఆర్థిక ఇబ్బంది తగ్గడంతో పాటు పలు సంక్షేమ పథకాల అమలుకు మెరుగుపర్చడం జరుగుతుందనే ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది.

గత మంత్రిమండలి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఔటర్ రింగ్ రోడ్డు లోపల, బయట ఓఆర్ఆర్‌ను ఆనుకొని ఉన్న మొత్తం 27 అర్బన్ లోకల్ బాడీస్ (మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు) జీహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఇందుకోసం జీహెచ్ఎంసీ చట్టం, తెలంగాణ మున్సిపల్ చట్టాలకు అవసరమైన సవరణలు చేయాలని నిర్ణయించింది. హైదరాబాద్ నగరంలో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. జీహెచ్ఎంసీ పరిధిలో అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టమ్ ఏర్పాటుకు దాదాపు రూ. 14,725 కోట్ల ఖర్చు అవుతుందని ప్రాథమికంగా అంచనా వేసింది. నగరంలో విద్యుత్ సర్కిళ్ల వారిగా మూడు విభాగాలుగా ఈ ప్రాజెక్టు చేపట్టాలని నిర్ణయించింది.

రాష్ట్రంలోని వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్, మిషన్ భగీరథ, సురక్షిత మంచి నీటి పథకాలు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లయ్ సీవరేజ్ బోర్డ్ పవర్ కనెక్షన్లన్నీ కొత్త డిస్కమ్ పరిధిలోకి వస్తాయి. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, రాబోయే పదేండ్లకు అవసరమయ్యే విద్యుత్ సరఫరా, ఉత్పత్తి అంచనాలను పరిగణలోకి తీసుకుని పునరుత్పాదక విద్యుత్ వినియోగం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నిబంధనల ప్రకారం, రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ వినియోగాన్ని పెంచాలని నిర్ణయం. ఇందులో భాగంగా 5 ఏళ్ల కాలపరిమితి ఒప్పందాలతో 3 వేల మెగావాట్ల సోలార్ పవర్ కొనుగోలుకు వీలైనంత తొందరగా టెండర్లు పిలవాలి. సోలార్ పవర్ తరహాలోనే పంప్డ్ స్టోరేజ్ పవర్ వినియోగం పెంచడానికి 5 ఏళ్ల కాలపరిమితి ఒప్పందాలతో 2 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ పవర్ కొనుగోలుకు టెండర్లు పిలవాలి. పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్లను నెలకొల్పేందుకు ముందుకు వచ్చే కంపెనీలు, పెట్టుబడిదారులకు అనుమతి ఇచ్చేందుకు ఆమోదం. ఇప్పటికే డిస్కమ్‌ల వద్ద ఉన్న ఎంఓయూలను కూడా పరిశీలించాలని నిర్ణయం.

రాష్ట్రంలో 10 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని నిర్ణయం. అందుకు ఆసక్తిని వ్యక్తీకరించే కంపెనీలకు అవసరమైన భూమి, నీటిని ప్రభుత్వం కేటాయిస్తుంది. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి చేసే విద్యుత్‌ను ముందుగా రాష్ట్ర డిస్కమ్‌లకే అమ్మాలనే షరతుతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుంది. రాష్ట్రానికి వచ్చే కొత్త పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షించేందుకు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ లో కొత్త పరిశ్రమలకు అవసరమైన విద్యుత్తును సొంతంగా ఉత్పత్తి చేసుకునేందుకు అవకాశం కల్పించడం. కొత్త పరిశ్రమలు క్యాప్టివ్ పవర్ జనరేషన్‌కు దరఖాస్తు చేసుకుంటే వెంటనే అనుమతి ఇవ్వాలి. ఇందులో విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యానికి సంబంధిత ఎలాంటి గరిష్ఠ పరిమితి లేదు. రామగుండం థర్మల్ పవర్ స్టేషన్‌లో కొత్తగా నిర్మించే 800 మెగావాట్ల ప్లాంట్‌ను ఎన్టీపీసీ అధ్వర్యంలో చేపట్టాలి. పాల్వంచ, మక్తల్‌లోనూ ఎన్టీపీసీ అధ్వర్యంలో విద్యుత్తు ప్లాంట్ల నిర్మాణానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్ద నల్లబెల్లి గ్రామంలో ఎస్సీ, ఎస్టీ బీసీ యంగ్ ఇండియా ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి 20.28 ఎకరాల ప్రభుత్వ స్థల కేటాయింపు. ములుగు జిల్లా జగ్గన్నపేట గ్రామంలో స్పోర్ట్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు 40 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయింపు. రాష్ట్రంలో 56 ఏటీసీలకు అదనంగా జూబ్లీహిల్స్‌తో పాటు రాష్ట్రంలో కొత్తగా 6 ఐటీఐలను ఏటీసీలుగా మార్పు.

# ఉగ్రవాదుల అడ్డాగా ఓవైసీ గడ్డ

- సిడ్నీలోని ఉగ్రవాద కాల్పుల ఘటనకు హైదరాబాద్ కనెక్షన్
- ఈ ఘటన రాజకీయంగానూ అలజడి రగిలిస్తోంది
- రాజాసింగ్ సీఎం రేవంత్‌రెడ్డికి హెచ్చరికలు చేశారు
- ఉగ్రవాదం విషయంలో కఠినంగా వ్యవహరించాలన్నారు
- భారీ మూల్యం చెల్లించుకోవలసి వస్తుందన్నారు
- ఎక్కడ ఉగ్రదాడి జరిగినా మూలాలు హైదరాబాద్‌తోనే
- ఓవైసీతో దోస్తీ మంచిది కాదని సీఎంకి సూచించారు
- బీఆర్ఎస్ పార్టీ 25 శాతం పంచాయతీలను గెలుచుకుంది



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఆస్ట్రేలియా సిడ్నీలోని ఉగ్రవాద కాల్పుల ఘటనకు హైదరాబాద్ కనెక్షన్ ఉండటం కలకలం రేపడమే రాజకీయంగానూ అలజడి రగిలిస్తోంది. ఈ ఘటనపై గోషామహల్ ఎమ్మెల్యే, బీజేపీ మాజీ నేత టి.రాజాసింగ్ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి హెచ్చరికలు చేశారు. ఉగ్రవాదం విషయంలో కఠినంగా వ్యవహరించకుండా బుజ్జగింపు రాజకీయాలు చేసుకుంటూ వెళితే ఇక్కడ కూడా భారీ మూల్యం చెల్లించుకోవలసి వస్తుందన్నారు. సిడ్నీలోని బాండి బీచ్ వద్ద హనుక్కా వేడుకల సమయంలో జరిగిన కాల్పుల ఘటనను ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ టోలీచౌకీకి చెందిన వ్యక్తి సాజిద్ అక్రమ్, అతని కుమారుడు నవీద్ కలిసి ఆస్ట్రేలియాలో ఉగ్రదాడికి పాల్పడ్డారన్న ఆరోపణలు దేశవ్యాప్తంగా చర్చకు దారి తీయగా, దీనిపై రాజాసింగ్ ఘాటుగా స్పందించారు. "ప్రపంచంలో ఎక్కడ ఉగ్రదాడి జరిగినా దాని వెనుక మూలాలు హైదరాబాద్‌తోనే ముడిపడుతున్నాయి. ముఖ్యంగా ఓల్డ్ సిటీ ఉగ్రవాదులకు అడ్డాగా మారింది" అంటూ రాజాసింగ్ నేరుగా ఆరోపణలు చేశారు. "దేశంలో ఎక్కడ అలజడి రేగినా దానికి మూలాలు హైదరాబాద్ ఓల్డ్‌సిటీలో కనిపిస్తాయి. టోలీచౌకీలో ఒకప్పుడు నివసించిన వ్యక్తి ఇప్పుడు విదేశాల్లో ఉగ్రదాడి చేశారు. టోలీచౌకి ఓవైసీ పార్లమెంట్ స్థానం" అంటూ రాజాసింగ్ కామెంట్ చేశారు ఆస్ట్రేలియాలో జరిగిన ఉగ్రదాడిని తేలకగా తీసుకోవద్దని రాజాసింగ్ సీఎం రేవంత్‌రెడ్డిని హెచ్చరించారు. టోలీచౌకి వ్యక్తికి సంబంధం ఉన్నందున అతని బంధువులను విచారణ చేయాలని సూచించారు. 'ఓటు బ్యాంక్, బుజ్జగింపు రాజకీయాలు చేస్తే తెలంగాణ భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని' హెచ్చరించారు ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి కళ్లు తెరవాలని ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఇంటెలిజెన్స్ నిఘాను బలపరచాలని సూచించారు. "ఓవైసీతో దోస్తీ ఇవాళ కాకపోతే రేపైనా చేటు చేస్తుంది. దానిని వదిలేయండి. టెర్రరిస్టులతో ఓవైసీకి ఉన్న లింక్ ఇవాళ కాకపోయినా రేపైనా బయటపడుతుంద"ని సీఎం రేవంత్ రెడ్డికి సూచన చేశారు. ఆస్ట్రేలియాలోని సిడ్నీలో తీవ్ర కలకలం రేపిన సామూహిక కాల్పుల ఘటనలో ప్రధాన నిందితుడికి హైదరాబాద్ మూలాలు ఉన్నట్లు తేలింది. ఆదివారం బాండీ బీచ్‌లో యూదుల హనుక్కా వేడుకల సందర్భంగా జరిగిన ఈ దాడిలో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దారుణానికి పాల్పడిన ఇద్దరిలో ఒకడైన సాజిద్ అక్రమ్ (50) హైదరాబాద్‌కు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. దాడి సమయంలో పోలీసుల కాల్పుల్లో సాజిద్ మరణించగా, అతనితో పాటు దాడిలో పాల్గొన్న కుమారుడు నవీద్ అక్రమ్ (24) గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇది ఇస్లామిక్ స్టేట్ (ఐసిస్) ప్రేరేపిత ఉగ్రదాడి అని ఆస్ట్రేలియా అధికారులు ప్రకటించారు.తెలంగాణ డీజీపీ వెల్లడించిన వివరాల ప్రకారం, సాజిద్ అక్రమ్ హైదరాబాద్ వాస్తవ్యుడు. ఇక్కడే బీకాం పూర్తి చేసి, ఉద్యోగం కోసం 1998 నవంబర్‌లో విద్యార్థి వీసాపై ఆస్ట్రేలియాకు వెళ్లాడు. గత 27 ఏళ్లుగా అక్కడే నివసిస్తున్న అతనికి హైదరాబాద్‌లోని కుటుంబంతో పెద్దగా సంబంధాలు లేవు. చివరిసారిగా 2022లో హైదరాబాద్ వచ్చి వెళ్లాడు. కుటుంబ కలహాల కారణంగా బంధువులు చాలాకాలం క్రితమే అతనితో సంబంధాలు తెంచుకున్నారు. 2017లో తండ్రి చనిపోయినప్పుడు కూడా సాజిద్ రాలేదని పోలీసులు తెలిపారు. అతని రాడికలైజేషన్‌కు, భారత్‌కు ఎలాంటి సంబంధం లేదని తెలంగాణ పోలీసులు స్పష్టం చేశారు.

ఆస్ట్రేలియా వెళ్లాక సాజిద్ యూరోపియన్ మహిళ వెనెరా గ్రోసోను వివాహం చేసుకున్నాడు. వారికి కుమారుడు నవీద్, ఒక కుమార్తె ఉన్నారు. వారంతా ఆస్ట్రేలియా పౌరులు కాగా, సాజిద్ మాత్రం భారత పాస్‌పోర్ట్‌నే కొనసాగిస్తున్నాడు.దాడి జరిగిన తీరుపై ఆస్ట్రేలియా ఫెడరల్ పోలీస్ కమిషనర్ క్రిస్సీ బారెట్ మాట్లాడుతూ, ఇది ఐసిస్ ప్రేరేపిత ఉగ్రవాద దాడి. వయసుతో సంబంధం లేకుండా కేవలం మరణాల సంఖ్య పెంచడమే లక్ష్యంగా నిందితులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు అని తెలిపారు. నిందితులు వాడిన వాహనంలో పేలుడు పదార్థాలు, ఐసిస్ జెండాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.దాడికి నెల రోజుల ముందు నిందితులు ఫిలిప్పీన్స్‌లో పర్యటించినట్లు దర్యాప్తులో తేలింది. నవంబర్ 1 నుంచి 28 వరకు వారు అక్కడ ఉన్నారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ స్వీట్ షాక్..!

(మొదటిపేజీ తరువాయి)



కాంగ్రెస్‌కు అనుకూలంగా మారారు. వీరిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ.. బీఆర్ ఎస్ పార్టీ తొలుత స్పీకర్‌కు, తర్వాత.. హైకోర్టుకు.. ఇక్కడా జాప్యం జరుగుతున్న నేపథ్యంలో తుదకు సుప్రీంకోర్టుకు వెళ్లింది. మొత్తంగా గతంలోనే విచారణ జరిపిన కోర్టు.. నాలుగు వారాల్లోగా సదరు ఎమ్మెల్యేల విషయంపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే.. ఆ సమయంలోనూ జాప్యం కావడంతో మరింత సమయం ఇచ్చింది.

ఈ పరిణామాల క్రమంలో పార్టీ మారారని ఆరోపణలుఎదుర్కొంటున్నబీఆర్ ఎస్ఎమ్మెల్యేల్లో 10 మంది.. తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీ, కడియం శ్రీహరి, దానం నాగేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలే యాదయ్య, సంజయ్ కుమార్‌లకు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. వారిని విచారణకు పిలిచారు. వీరిలో దానం నాగేందర్, కడియం శ్రీహరిలు వివిధ కారణాలతో స్పీకర్ విచారణకు హాజరు కాలేదు. మరో 8 మంది మాత్రం స్పీకర్ విచారణకు వచ్చి వివరణ ఇచ్చారు. వీరిలో ఐదుగురికి సంబంధించి తాజాగాబుధవారం స్పీకర్ ప్రసాదరావు ఉత్తర్వులు జారీ చేశారు. తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీలు పార్టీ మారలేదని స్పష్టం చేశారు. వారంతా బీఆర్ ఎస్‌లోనే కొనసాగుతున్నారని స్పీకర్ స్పష్టం చేశారు. ఇక, మిగిలిన ఐదుగురిలో కడియం శ్రీహరి, దానం నాగేందర్‌లను విచారించాల్సి ఉందన్నారు. మరో ముగ్గురు కాలే యాదయ్య, పోచారం, సంజయ్‌లకు సంబంధించి గురువారం నిర్ణయం వెలువరిస్తామన్నారు. ఇది లావుంటే.. ఈ నెల 19న సుప్రీంకోర్టులో ఈ కేసు మరోసారి విచారణకు రానుంది. ఈ నేపథ్యంలో స్పీకర్ నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది.

మిగిలినవారు దానం నాగేందర్, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలే యాదయ్య, సంజయ్ కుమార్ ఉన్నారు. వీరిపై కూడా విచారణలు జరిగాయి. వీరిలో కడియం శ్రీహరి, దానం నాగేందర్ ఇంకా స్పీకర్ కు నిర్ణయం చెప్పలేదు. మిగతా ముగ్గురి విచారణ పూర్తయింది. వారి పై నిర్ణయం కూడా త్వరలో ప్రకటించే అవకాశం ఉంది. గతంలో స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడంతో స్పీకర్ జాప్యం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. జులై 2025లో సుప్రీంకోర్టు 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. అక్టోబర్ 31, 2025 గడువు ముగిసినా నిర్ణయం తీసుకోకపోవడంతో 17న సుప్రీంకోర్టు "గ్రాస్ కంటెంప్ట్" అంటూ హెచ్చరించి, 4 వారాల్లో అంటే డిసెంబర్ 18లోపు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. ఈ ఒత్తిడి కారణంగా స్పీకర్ విచారణలు వేగవంతం చేసి, ఐదుగురిపై తొలి దశ తీర్పు ఇచ్చారు. ఈ ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లుగా ఆధారాలు ఉన్నాయని బీఆర్ఎస్ లాయర్లు స్పీకర్ ఎదుట వాదించారు. కాంగ్రెస్ సమావేశాలకు హాజరై, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని, ప్రసంగాలు చేశారు. వీడియోలు, ఫోటోలు, ప్రకటనలు ఆధారాలుగా సమర్పించారు. ఇది స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వం వదులుకున్నట్లని వారన్నారు. అయితే పార్టీలో అధికారికంగా చేరలేదు. సీఎం రేవంత్ రెడ్డితో భేటీలు కేవలం నియోజకవర్గ అభివృద్ధి కోసమే. పార్టీ మారినట్లు స్పష్టమైన ఆధారాలు లేవన్నారు. వీరి వాదనకే స్పీకర్ మొగ్గు చూపారు. అయితే స్పీకర్ నిర్ణయంపై భారత రాష్ట్ర సమితి న్యాయపోరాటం చేసే అవకాశం ఉంది.

# పాలకుర్తిలో జోరు తగ్గిన కాంగ్రెస్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ కు సొంత పార్టీ నుంచే నిరసన సెగలు తగులుతున్నాయి. పంచాయతీ ఎన్నికల ఫలితాలు పార్టీకి వరుస షాకులను ఇస్తున్నాయి. గత రెండు విడతల ఎన్నికల్లో నియోజకవర్గ వ్యాప్తంగా ఆమె బలపరిచిన పలువురు అధికారిక అభ్యర్థులు ఓటమి పాలవగా, తాజాగా మూడో విడతలోనూ అదే సీన్ రిపీట్ అయ్యింది. నియోజకవర్గంలో అత్యంత కీలకమైన దేవరుప్పుల మేజర్ గ్రామపంచాయతీలో పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇక్కడ ఝాన్సీ రెడ్డి తన ముఖ్య అనుచరుడైన జక్కుల గంగరాజును కాంగ్రెస్ అధికారిక అభ్యర్థిగా బరిలోకి దించారు. అయితే, స్థానిక కాంగ్రెస్ శ్రేణుల మద్దతు ఉన్న పెద్ది కృష్ణమూర్తి గౌడ్ రెబల్ అభ్యర్థిగా పోటీ చేశారు. ఫలితాలు వెలువడ్డాక ఝాన్సీ రెడ్డికి షాక్ తగిలేలా.. ఆమె బలపరిచిన అభ్యర్థి గంగరాజు ఏకంగా మూడో స్థానానికి పరిమితమయ్యారు. ఇక్కడ ప్రధాన పోటీ కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి కృష్ణమూర్తికి, బీఆర్ఎస్ అభ్యర్థి సుందర్‌కు మధ్య నువ్వానేనా అన్నట్లు సాగింది. చివరికి 870 ఓట్ల భారీ మెజారిటీతో రెబల్ అభ్యర్థి పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఘన విజయం సాధించారు.

గత రెండు విడతల్లోనూ పాలకుర్తి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఝాన్సీ రెడ్డి నిర్ణయాలను వ్యతిరేకిస్తూ రెబల్స్ బరిలోకి దిగి విజయాలు సాధించారు. క్షేత్రస్థాయి కార్యకర్తల మనోభావాలను పట్టించుకోకుండా అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారనే అసంతృప్తి క్యాడర్‌లో ఉంది. దానికి నిదర్శనమే దేవరుప్పుల ఫలితం. ఝాన్సీ రెడ్డి అభ్యర్థి ఓడిపోయినప్పటికీ, గెలిచింది కాంగ్రెస్ రెబల్ కావడంతో దేవరుప్పుల మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నాయి. ఒక టీపీసీసీ ఉపాధ్యక్షురాలిగా ఉండి, సొంత నియోజకవర్గంలో వరుసగా మూడు విడతల్లోనూ తన వర్గాన్ని గెలిపించుకోలేకపోవడం రాజకీయంగా ఆమెకు ఇబ్బందికర పరిణామమేనని విశ్లేషకులు అంటున్నారు.

రెండో విడత పంచాయతీ ఎన్నికల్లోనే ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి ఘోర పరాభవం ఎదురైంది. మూడు గ్రామాల్లో ఆమె బలపర్చిన అభ్యర్థులు ఓడిపోయారు. అక్కడ కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు గెలిచారు. ఈ 3 గ్రామాల్లో.. ఝాన్సీ రెడ్డి సొంత గ్రామం చెర్లపాలెం కూడా ఉంది. చెర్లపాలెంలో ఝాన్సీ రెడ్డి అనుచరుడు కిరణ్ పై.. 80 ఓట్ల మెజారిటీతో రెబల్ అభ్యర్థి మహేందర్ గెలిచారు. మడిపల్లిలో ఝాన్సీ రెడ్డి బలపరిచిన అభ్యర్థిపై రెబల్ అభ్యర్థి భారీ విజయం సాధించారు. మడిపల్లిలో 750 ఓట్లతో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి రామలింగం గెలిచారు. సోమారంలో రెబల్ అభ్యర్థి లింగమూర్తి 92 ఓట్లతో గెలుపొందారు. సొంత పార్టీవారు సూచించిన అభ్యర్థిని కాదని, ఝాన్సీ రెడ్డి నిలబెట్టిన వ్యక్తిపై.. రెబల్ అభ్యర్థి విజయం సాధించారు. గుర్తూరు గ్రామంలో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి ఇస్సంపెల్లి కవిత విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి ఏర్పుల లలితపై విక్టరీ కొట్టారామె. ఇక, ఫతేపురం గ్రామంలో రెబల్ అభ్యర్థి కుంభం మహేందర్ రెడ్డి విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన వారిని కాకుండా సొంత నిర్ణయంతో అభ్యర్థులను బరిలో నిలిపారు ఝాన్సీ రెడ్డి. ఉపాధ్యక్షురాలిని అంటూ కామెంట్స్ చేశారు. తనకు తిరుగులేదని చెప్పుకొచ్చారామె. దీంతో.. అసమ్మతి వర్గం నేతలు అంతా ఒక్కటై రెబల్ అభ్యర్థుల్ని బరిలో దింపారు. నర్సింగపురంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని నిలదీశారు. పార్టీకి అనుకూలంగా పనిచేసిన, కష్టకాలంలో కాంగ్రెస్‌కు అండగా నిలిచిన వ్యక్తిని పక్కనపెట్టి, ఎమ్మెల్యేకు నచ్చిన వ్యక్తికే సర్పంచ్ టికెట్ ఇవ్వడంపై కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ కోసం పనిచేసిన వారికి న్యాయం చేయకుండా, వ్యక్తిగత ఇష్టాలతో అభ్యర్థులను ఎంపిక చేస్తే ఎలా? అంటూ ఎమ్మెల్యేను ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచిన శ్రేణులను యశస్విని రెడ్డి అప్పట్లో అక్కున చేర్చుకున్నారని, కానీ ఇప్పుడు అదే శ్రేణులు ఆమె పనితీరుపై ప్రశ్నలు సంధిస్తున్నాయని స్థానిక నేతలు అంటున్నారు.

మా అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలను అభివృద్ధి చేస్తాం అని ఎమ్మెల్యే చెప్పడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మిమ్మల్ని ఎమ్మెల్యేగా గెలిపిస్తే రెండేళ్లుగా ఏం చేశారు? అంటూ నేరుగా ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధి పనులు, హామీల అమలు అంశాలపై స్పష్టమైన సమాధానాలు రాకపోవడంతో అసహనం మరింత పెరుగుతోంది. సమాధానం చెప్పలేక ఆడబిడ్డను అడ్డుకుంటారా అంటూ సెంటిమెంట్ రాగం తీస్తున్నారు ఎమ్మెల్యే. ఇప్పటికే కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి తీరుతో.. నియోజకవర్గంలోని కీలక కాంగ్రెస్ నేతలు వేరుకుంపటి పెట్టిన పరిస్థితి ఉంది. ఝాన్సీ రెడ్డి అభ్యర్థులకు వ్యతిరేకంగా అసమ్మతి వర్గం సుమారు.. 50 మంది రెబల్ అభ్యర్థులను బరిలో నిలిపినట్లు సమాచారం.

ఒకవైపు అధికారిక కాంగ్రెస్ అభ్యర్థులు, మరోవైపు రెబెల్ అభ్యర్థులు బరిలో ఉండటంతో గ్రామ పంచాయతీ ఎన్నికలు కాంగ్రెస్‌కు ప్రతిష్ఠాత్మకంగా మారాయి. దీనికి తోడు ప్రజల నిలదీతలు, స్వంత పార్టీ కార్యకర్తల తిరుగుబాటుతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అయోమయంలో పడినట్లు తెలుస్తోంది. ప్రచారంలో ఎటు వెళ్లినా ప్రశ్నలు, విమర్శలే ఎదురవుతుండటంతో పరిస్థితిని ఎలా చక్కదిద్దుకోవాలన్న దానిపై ఆమె వర్గం ఆలోచనలో పడింది.

# పల్లెపోరులో కాంగ్రెస్ జోరు..!

- **రాష్ట్రంలో ముగిసిన మూడో విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్**
- **ఈ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ మద్దతుదారులు పైచేయి సాధించారు**
- **మొత్తం 182మండలాల్లోని ఈ ఎన్నికలు జరిగాయి**
- **394ఏకగ్రీవం కాగా, వార్డులు 7,916ఏకగ్రీవం అయ్యాయి**
- **ఆఖరివిడతలో 53, 06,401మంది ఓటర్లు ఉన్నారు**
- **సంగారెడ్డిలో ఒక్క ఓటుతో సర్పంచి అభ్యర్థికి విజయం వరించింది**
- **ఈనెల 22న పదవీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు**
- **బీఆర్ఎస్ పార్టీ 25 శాతం పంచాయతీలను గెలుచుకుంది**



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో మూడో(ఆఖరి) విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. మొత్తం 182మండలాల్లోని 3,752పంచాయతీ సర్పంచ్ స్థానాలకు, 28,410వార్డు స్థానాలకు పోలింగ్ జరిగింది. మూడో విడతలో 4,157పంచాయతీలకు గాను 394ఏకగ్రీవం కాగా, వార్డులు 7,916ఏకగ్రీవం అయ్యాయి. ఆఖరివిడతలో 53, 06,401మంది ఓటర్లు ఉన్నారు. పోలింగ్ ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు కొనసాగింది. క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నారు. చాల గ్రామాల్లో ఉదయం 11గంటలకే 60శాతంకు పైగా పోలింగ్ నమోదైంది. రాష్ట్రంలో మొత్తం 12 వేల 728 గ్రామ పంచాయతీలకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. డిసెంబర్ 11న మొదటి దశ ఎన్నికల ప్రక్రియ ముగిసిపోయింది. మొదటి విడతలో 4,230పంచాయతీలకు ఎన్నికలకు పోలింగ్ జరిగింది. వాటిలో కాంగ్రెస్ పార్టీ 2,425సర్పంచ్ స్థానాలను గెలుచుకోగా..బీఆర్ఎస్ 1168, బీజేపీ 189, ఈతరులు 464సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకున్నారు.డిసెంబర్ 14న రెండో దశ పోలింగ్ జరిగిన 4,333సర్పంచ్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ 2,331, బీఆర్ఎస్ 1,195, బీజేపీ 257, ఇతరులు 578స్థానాల్లో విజయం సాధించారు.

రాష్ట్రంలో మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ మద్దతుదారులు పైచేయి సాధించారు. మొత్తం 4,158 స్థానాల్లో ఎక్కువ చోట్ల గెలిచి ఆధిక్యాన్ని చాటారు. రాత్రి 9 గంటల వరకు కాంగ్రెస్ 2142 స్థానాల్లో గెలుపొందగా, బీఆర్ఎస్ 1114 స్థానాల్లోనూ, బీజేపీ 228 స్థానాల్లోనూ, ఇతరులు 471 స్థానాల్లో లీడింగ్‌లో ఉన్నారు. మొదటి, రెండో విడతల్లాగే మూడు విడతలోనూ కాంగ్రెస్ పార్టీ 2000 పైచిలుకు సర్పంచి స్థానాల్లో గెలుపు జెండా ఎగురవేసింది.

ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం, జగిత్యాల, హనుమకొండ, మహబూబాబాద్ , మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, మహబూబ్‌నగర్, నల్గొండ, నాగర్ కర్నూల్, పెద్దపల్లి, నిజామాబాద్, సంగారెడ్డి, వికారాబాద్ , సూర్యాపేట, ఖమ్మం, యాదాద్రి భువనగిరి. రంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ మద్దతుదారులు కైవసం చేసుకున్నారు. మూడో దశ ఎన్నికల కోసం 182 మండలాల్లో మొత్తం 4,159 గ్రామ పంచాయతీలకు నోటిఫికేషన్ వెలువడింది. అందులో 11 సర్పంచి పదవులకు నామినేషన్లు దాఖలు చేయలేదు. 394 పదవులు ఏకగ్రీవం అయ్యాయి. రెండు జీపీలలో ఎన్నికలపై న్యాయస్థానం స్టే విధించింది. మిగిలిన 3,752 సర్పంచి పదవులకు పోలింగ్ జరిగింది.

గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడోదశలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం గుండ్లరేవు గ్రామానికి జరిగిన సర్పంచి ఎన్నికల్లో భూక్యా చంద్రబాబు, బానోత్ జగన్నాథం అలియాస్ జగన్ పోటీ పడ్డారు. ఇద్దరూ కాంగ్రెస్‌లోని ఇరు వర్గీయుల మద్దతుతో బరిలో దిగారు. వీరి పేర్ల కారణంగా పోటీతోపాటు ప్రచారం కూడా ఆసక్తిని రేపింది. ఇవాళ జరిగిన పోలింగ్‌లో భూక్యా చంద్రబాబు విజయం సాధించారు. దీంతో జగన్‌పై చంద్రబాబు విజయం అంటూ చర్చ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జూలూరుపాడు మండలం గుండ్లరేవులో జగన్‌పై చంద్రబాబు గెలుపొందారు. గుండ్లరేవు సర్పంచ్‌గా చంద్రబాబు(కాంగ్రెస్) గెలిచారు. జగన్ (బీఆర్ఎస్) ఓటమి పాలయ్యారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం తమ్మలోనిగూడెం పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన దెంది రాంరెడ్డి (కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి) వారి వంశంలో మూడో తరం సర్పంచి. మొదట చింతపట్ల గ్రామపంచాయతీ తమ్మలోనిగూడెం అనుబంధ గ్రామంగా ఉండేది. చింతపట్లకు 1959లో మొదటిసారి సర్పంచి ఎన్నికలు జరిగాయి. అప్పుడు దెంది రాంనాథ్‌రెడ్డి మొదటి సర్పంచిగా గెలిచారు. తర్వాతస వరుసగా మూడుసార్లు సర్పంచిగా సేవలు అందించారు. తర్వాత ఆయన కుమారుడు దెంది పర్వత్‌రెడ్డి ఐదేళ్లు చింతపట్ల సర్పంచిగా ఉన్నారు. విభజన తరువాత తమ్మలోనిగూడెం పంచాయతీ ఏర్పడింది. మూడో తరం నుంచి దెంది రాంరెడ్డి (రాంనాథ్‌రెడ్డి మనవడు) 489 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఒక్క ఓటుతో సర్పంచి అభ్యర్థికి విజయం వరించింది. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం బానాపూర్ సర్పంచి పదవికి కాంగ్రెస్ మద్దతుదారుగా పుప్పాల అనిల్, భారాస మద్దతుదారుగా పుప్పాల శంకర్ పోటీ చేశారు. 526 ఓట్లకు గానూ 496 ఓట్లు పోలయ్యాయి. 13 ఓట్లు చెల్లకుండా పోగా, నోటాకు 2 ఓట్లు పడ్డాయి. అనిల్‌కు 241 ఓట్లు రాగా.. శంకర్‌కు 240 ఓట్లు వచ్చాయి. ఒక్క ఓటు తేడాతో గెలుపు ఖరారైంది. రీకౌంటింగ్ చేసినా ఫలితం మారలేదు. మూడు విడతల్లో గెలిచిన నూతన సర్పంచ్ లు, వార్డు సభ్యులు ఈనెల 22న పదవీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

ప్రభుత్వం పై వ్యతిరేకత లేదని నిరూపించుకునేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గట్టిగా పోరాడారు. అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు తాము ఎమ్మెల్యేలుగా ఉన్న ప్రాంతాల్లోనే కాకుండా ఇతర నియోజకవర్గాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఉన్న చోట కూడా కాంగ్రెస్ నేతలు గట్టిగా పోరాడి విజయాలు వచ్చేలా చేసుకున్నారు. అయితే బీఆర్ఎస్ నేతలు కూడా గ్రామ స్థాయిలో తమ పట్టు జారకుండా చాలా వరకూ గట్టి ప్రయత్నాలు చేశారు. బీజేపీ కొన్ని ఆదిలాబాద్, నిర్మల్, కామారెడ్డి వంటి చోట్ల మంచి ఫలితాలు సాధించింది.

మూడు దశల ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్ పార్టీ 55 నుంచి 60 శాతం పంచాయతీలను కైవసం చేసుకున్నట్లుగా భావించవచ్చు. బీఆర్ఎస్ పార్టీ 25 శాతం పంచాయతీలు.. మిగతా పంచాయతీలు.. బీజేపీ, ఇతరులు గెల్చుకున్నారు. ఇతరుల్లో ఎక్కువగా కాంగ్రెస్ పార్టీ రెబల్స్ ఉన్నారు. మొత్తంగా గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ .. అధికార పార్టీగా పట్టు నిలుపుకుంది.

పంచాయతీ ఎన్నికల మూడో విడత ఫలితాలు ప్రతిపక్షాలకు చెంపపెట్టులా మారాయని, తెలంగాణ గ్రామీణ రాజకీయాల్లో స్పష్టమైన మార్పుకు ఇవి సంకేతమని పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ ప్రకటించారు. పంచాయతీ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ఈ విజయం వెనుక సమన్వయంతో కూడిన బలమైన ప్రచార వ్యూహాలే ప్రధాన కారణమన్నారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులను ఒకే వేదికపై సమన్వయం చేస్తూ గ్రామ స్థాయి వరకు విస్తరించిన ప్రచారం పార్టీకి అనుకూలంగా మారిందని తెలిపారు.

## బంచరాయితండలో కాంగ్రెస్ 56 ఓట్ల మెజారిటీతో గెలుపు

- **బంచరాయితండలో కాంగ్రెస్ పార్టీ 7 వార్డులతో పాటు సర్పంచ్ సీటు గెలుపు**
- **ప్రజల తీర్పు కాంగ్రెస్‌కే – బంచరాయితండలో కమ్లి పుల్యా ఘన విజయం**
- **కురవి మండలంలో కాంగ్రెస్ జెండా ఎగిరింది – బంచరాయితండలో చారిత్రక విజయం**
- **అభివృద్ధి నినాదానికి ప్రజల మద్దతు – బంచరాయితండలో కమ్లి పుల్యా సర్పంచ్‌గా ఎన్నిక**



**మహబూబాబాద్, విశాలభారతి:**

మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండ గ్రామ పంచాయతీ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని నమోదు చేసింది. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన బాదావత్ కమ్లి పుల్యా 56 ఓట్ల భారీ మెజారిటీతో సర్పంచ్‌గా ఘన విజయం సాధించారు. ఈ ఫలితంతో గ్రామంలో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లువెత్తాయి. సర్పంచ్ ఎన్నికలతో పాటు గ్రామ పంచాయతీలోని వార్డు ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. మొత్తం 7 వార్డులను మెజారిటీతో గెలుచుకొని గ్రామ పాలనపై పట్టు సాధించింది. దీంతో బంచరాయితండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు స్పష్టంగా వెల్లడైంది. ఎన్నికల ఫలితాల అనంతరం గ్రామంలో సంబర వాతావరణం నెలకొంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చుతూ, మిఠాయిలు పంచుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, తాగునీరు, రహదారులు, విద్య, ఆరోగ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి కొత్త పాలకవర్గం కృషి చేస్తుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బాదావత్ కమ్లి పుల్యా మాట్లాడుతూ, "ఈ విజయం నా వ్యక్తిగత విజయం కాదు. బంచరాయితండ గ్రామ ప్రజల ఆశీర్వాద ఫలితం. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా పాలన అందిస్తాను" అని హామీ ఇచ్చారు. బంచరాయితండలో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఈ ఘన విజయం రాబోయే రోజుల్లో గ్రామ రాజకీయాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ధనుర్మాసంలో హరిదాసులే సంస్కృతి సారథులు

**కోదాడ విశాలాభారతి:**

ధనుర్మాసం మొదలైన దగ్గర్నుంచే తెలుగు లోగిళ్లలో పండగ వాతావరణం మొదలవుతుంది. ఇంటిముందు ముగ్గులు, హరిదాసులు, బుడబుక్కలవారు, గంగిరెద్దులవాళ్లతో గ్రామాల్లో పండుగ వాతావరణం వస్తుంది. లేలేత సూర్యకిరణాలు భూమిని తాకే వేళ, ఇంటి ముందు మహిళలు ముగ్గులు పెట్టేవేళ, రామదాసు కీర్తనలు, హరినామ సంకీర్తన,శ్రీ కృష్ణ లీలామృతాన్ని గానం చేసుకుంటూ... కాలికి గజ్జెకట్టి తంబుర మీటుతూ, తలపై అక్షయ పాత్రతో చేతిలో చిడతలతో హరిదాసులు చేసే సంకీర్తనలు ధనుర్మాసం వేళ కనిపించే అతి గొప్ప సాంప్రదాయాల్లో ఒకటి గా చెప్పవచ్చును. సంక్రాంతి ముందు మాత్రమే హరిదాసులు కనపడతారు మళ్ళీ సంవత్సరం దాకా రారు, హరిదాసు అంటే పరమాత్మతో సమానం.శ్రీ మహావిష్ణువుకు ప్రతినిధులు హరిదాసులు హరిదాసుల అక్షయపాత్రలో బియ్యం పోస్తే మనం తెలిసి తెలియక చేసిన ఎన్నో పాపలు తొలగిపోతాయి. మనుషులు ఇచ్చే దానధర్మాలు అందుకొని వారికి ఆయురారోగ్యాలు భోగభాగ్యాలు కలగాలని దీవించేవారు హరిదాసులు. ధనుర్మాసం నెలరోజుల పాటు హరినామన్ని గానం చేసినందుకు చివరి రోజున స్వయం పాకానికి అందరూ ఇచ్చే ధన, ధాన్య, వస్తు దానాలను స్వీకరిస్తారు. సూర్యభగవానుడు ప్రసాదించిన అక్షయ పాత్రగా వారి శిరస్సుపై పంచలోహ పాత్రను ధరిస్తారు.



ధనుర్మాసం నెలరోజులు సూర్యోదయానికి ముందే శ్రీకృష్ణ గోదాదేవిని స్మరించి, తిరుప్పావై పఠించి, అక్షయ పాత్రను ధరించి హరిదాసులు గ్రామ సంచారం ప్రారంభిస్తారు. శ్రీకృష్ణునికి మరోరూపం హరిదాసులని అంటారు పెద్దలు. గొబ్బెమ్మలను ఇంటి ముందు చక్కగా అలంకరించి, హరినామ స్మరణ చేసే వారిని అను గ్రహించడానికి హరిదాసు రూపంలో వైకుంఠపురం నుండి శ్రీమహావిష్ణువు వస్తాడన్నది ఒక నమ్మకం. హరిదాసు అనగా పరమాత్మతో సమానం మనుషులు ఇచ్చే ధానధార్మలు అందుకొని వారికి ఆయురారోగ్యాలు భోగభాగ్యలు కలగాలని దీవించేవారు హరిదాసులు. నెలరోజుల పాటు హరినామన్ని గానం చేసినందుకు చివరి రోజున స్వయం పాకానికి అందరూ ఇచ్చే ధన, ధాన్య, వస్తు దానాలను స్వీకరిస్తారు. ఇంటికి తిరిగి వెళ్లే వరకు హరినామ సంకీర్తన తప్ప మరేమి మాట్లాడరు. అక్షయపాత్రను దించరు. ఇంటికి వెళ్ళాక అతని ఇల్లాలు ఆ హరిదాసు పాదాలు కడిగి, అక్షయపాత్రను దించుతుంది. హరిదాసు పేద, ధనిక భేదం లేకుండా అందరి ఇంటికి వెళ్తాడు. ఎవరి ఇంటి ముందు ఆగడు. శ్రీమద్రమా రమణ గోవిందో హరీ అంటూ.. ఇంటి ముందు ముగ్గు చుట్టూ ఒకసారి తిరుగుతాడు. గుమ్మంలో ఎవరూ లేకపోతే మరో ఇంటికి వెళ్తాడు. హరిదాసు ఉట్టి చేతులతో వెళ్ళిపోతే ఆ ఇంటికి అరిష్టమంటారు పెద్దలు. అందుకే గ్రామాలలో హరిదాసుడు వస్తున్నాడంటే ఇంటి యజమానులు గుమ్మాలలో ధాన్యంతో సిద్ధంగా ఉంటారు . అక్షయపాత్రలో బియ్యం పోయడాన్ని ఆ శ్రీమహా విష్ణువుకు కానుకలు బహూకరించినట్లుగా భక్తులు భావిస్తారు.

హరిదాసు తలమీద గుండ్రటి రాగిపాత్రను భూమికి సంకేతంగా శ్రీమహావిష్ణువు పెట్టాడనే ప్రచారంలో ఉంది. హరిదాసు వస్తే ఎన్ని పనులు ఉన్నా ఇంటి ముందుకు వచ్చి అక్షయ పాత్రలో బియ్యం పోయండి. ఏడాదిలో ఎప్పుడూ కనపడని హరిదాసులు ధనుర్మాసం మొదలు నుంచి సంక్రాంతి వరకు ఈ నెల రోజులు మాత్రమే కనిపిస్తారు. గ్రామాల్లో హరిదాసులు సందడి సూర్యోదయంతోటే మొదలవు తుంది. ఇలా నెలరోజులుగా తిరిగి సంవత్సరానికి సరిపడ గ్రాసాన్ని హరిదాసులు సంపాదించు కుంటారు. వీరంతా బయట వూరినుంచే వస్తారు. ఏడాదిలో ప్రతి వూరికీ ఎవరెవరు వస్తారో వారు తప్పా ఇతరులు రారు. ముఖ్యంగా ఇలా వచ్చే వారిలో విష్ణు భక్తులైన సాతానులు, దాసరులు, రాజులు మొదలైన వారు ఇలా జీవిస్తూ వుంటారు. గ్రామ వీధుల్లో హరి దాసులుఇలా హరి భజన చేయడం కోలాహలంగా వుంటుంది. హరి దాసుని అక్షయ పాత్రలో బియ్యం వేయటానికి.. బాలబాలికలు పోటీలు పడతారు.హరిదాసులు ప్రతి ఇంటి ముందూ కూర్చుని లేవటం చాల కష్టమైన పని, అయినా భక్తిభావంలో అదంతా మరిచిపోతారు. హరిదాసులతో పాటు, ఈ పర్వదినాలలో, గంగి రెద్దుల వారు, బుడబుక్కలవారు, పగటి వేషధారులు, గారడీ వాళ్ళు, ఎందరెందరో జానపద కళాకారులతో, కన్నుల పండుగగా సంక్రాంతి పర్వ దినాలతో ముగుస్తాయి.

# ఆదర్శ రైతు గాదె నర్సిరెడ్డిని అభినందించిన కలెక్టర్

- **సోంపల్లి రైతులతో ముచ్చటించిన కలెక్టర్**
- **డ్రోన్ల వినియోగంతో రైతులకు మరింత లాభం**
- **కౌజు పిట్టలు, కొర్రమీన్లు, బాతులను రైతులు పెంచాలి**




**బూర్గంపాడు, విశాలభారతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సోంపల్లి ఆదర్శ రైతు గాదె నర్సిరెడ్డి పొలంలో బుధవారం నాడు కృషి విజ్ఞాన కేంద్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జితిస్ వి పాటిల్ పర్యవేక్షణలో డ్రోన్ల సహాయంతో వరి వంగడాలను వెదజల్లడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఎక్కువగా వరి వంగడాలను సాగు చేయడం అంతర పంటలు లేకపోవడంతో రైతులు నష్టపోతున్నట్టు తెలిపారు. అదేవిధంగా డ్రోన్ల వినియోగం చాలా లాబాదాయకంగా ఉంటుందని అన్నారు. రైతులకు ప్రధాన సమస్యగా కూలీల బెడద ఖర్చు ఎక్కువ, లాభం తక్కువ కావడంతో రైతులకు ఆదాయం తగ్గి ఆశించిన లాభం రాక నష్టపోతున్నట్టు తెలిపారు. రైతులు కౌజు పిట్టలు, బాతులు, చాపల పెంపకం కొర్రమీనులు వంటి ఆదాయ మార్గాలను ఎంచుకొని కొత్త తరహాలో వ్యవసాయం సాగు చేయుట ద్వారా మేలైన ఉత్పత్తులు సాధించవచ్చు అన్నారు. పలు రకాల కూరగాయల వైపు మొగ్గు చూపాలని సూచించారు. కొన్ని రకాల పంటలకు కోతుల బెడద ఉన్నందున రైతులు వాక్కాయ చెట్లను పెంచడంతో కోతులు బెడద నుంచి ఉపశమనం కలుగుతుందని అన్నారు. సోంపల్లి గ్రామ ఆదర్శ రైతు గాదె నర్సిరెడ్డి పొలంలో కృషి విజ్ఞాన కేంద్రం నూతన సాగు విధానాన్ని ఎంపిక చేయడం శుభపరిణామముగా భావిస్తూ గాదె నర్సిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రైతులతో, వ్యవసాయ అధికారులతో ముచ్చటించి అధిక దిగుబడులు సాధించుటకు పలు సూచనలు సూచించారు.

## ఉపాధి హామీ పథకంను నీరుగార్చేందుకు బిజెపి కుట్ర

- **కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య**



**అశ్వాపురం, విశాలభారతి:** గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేద కూలీలకు ఎంతో భరోసాగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని నీరు కార్చాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య అన్నారు. ఎన్నో పోరాటాలు ఉద్యమాల ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకంను తీసుకువచ్చిందన్నారు. ఆ పథకానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నామకరణం చేస్తే ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తొలగించేందుకు చేస్తున్న చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ చర్యలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలన్నారు . గాంధీ పేరు తొలగించాలని కుట్రలను కేంద్రం వెంటనే ఉపహరించుకోవాలన్నారు. ఈ కుట్రలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు, నిరసనలు చేస్తామన్నారు.

## కొంశేట్ పల్లి ఉప సర్పంచ్‌గా అనిల్ గౌడ్



**విశాలభారతి, మర్పల్లి:** మండలంలోని కొంశేట్ పల్లి పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన రాపియోద్దీన్ గెలుపొందారు. ఏడో వాడి నుండి పోటీ చేసిన అనిల్ గౌడ్ విజయం సాధించగా వార్డ్ మెంబర్లు అంతా ఏకగ్రీవంగా ఉపసర్పంచ్ గా అనిల్ గౌడ్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి నన్ను ఉపసర్పంచ్ గా ఎన్నుకున్న వార్డ్ మెంబర్లు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నన్ను వార్డ్ మెంబర్ గా గెలిపించిన నాతోటి కార్యకర్తలు సన్నిహితులు నాకోసం అహర్నిశలు శమించి న వారందరికీ ఎల్లవేళల అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తానన్నారు. గ్రామంలో తాగునీటి మురికి కాలువల శుభ్రత వీధిలైట్లు ఇతర సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని నిర్మూలించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో ఏ సమస్యలు ఉన్న నేరుగా తెలిపితే వాటిని పరిష్కరిస్తామన్నారు. గ్రామ అభివృద్ధి మొదటి లక్ష్యంగా పాలన సాగుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా అధిక నిధులు మంజూరు చేయించి గ్రామాన్ని వేగంగా అభివృద్ధి పరిచే విధంగా ప్రణాళికలు చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రత్యేక నిధులను కేటాయించి ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తానని ఆయన చెప్పుకొచ్చారు. ఈయన వెంట దుర్గేష్ గౌడ్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## స్పీకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పిఎసిఎస్ చైర్మన్, ఉప సర్పంచ్

- **ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి**



**విశాలభారతి, మర్పల్లి:** ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను గుర్తించి పరిష్కరిస్తే ప్రజలు ఆదరిస్తారని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో స్పీకర్ కార్యాలయంలో మర్పల్లి సహకార సంఘం చైర్మన్ ప్రవీణ్ రెడ్డి, పంచలింగాలు ఉప సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన ఆంజనేయులు గౌడ్ స్థానిక నాయకులతో కలిసి స్పీకర్ ప్రసాద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక సంస్థల జరిగిన ఎన్నికల పరిమాణాల గురించి వివరించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించినట్లయితే ప్రజలు మనల్ని గుర్తిస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు గూడెం రాములు యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నే సురేష్ యాదవ్ , మల్ రెడ్డి, నూతనంగా ఎన్నికైన వార్డ్ మెంబర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హయత్‌నగర్‌లో పాదచారుల భద్రతకు కీలక అడుగు

**ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ (FOB) నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి**




**విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :** హయత్‌నగర్ జాతీయ రహదారి డిపో సమీపంలో ప్రతిపాదిత ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ (FOB) నిర్మాణానికి హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి స్థల పరిశీలన చేపట్టారు.జాతీయ రహదారి విస్తరణ శాఖ, ట్రాఫిక్ పోలీస్, ఇంజినీరింగ్ శాఖ అధికారులతో కలిసి రహదారి వెడల్పు, పాదచారుల రాకపోకలు, పెరుగుతున్న వాహనాల ఒత్తిడి, బస్టాండ్-డిపో వల్ల ఏర్పడుతున్న ప్రమాదకర పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. ఇటీవల వినాయక నగర్ కాలనీ వద్ద రోడ్డు దాటుతుండగా మెడికల్ విద్యార్థిని ఐశ్వర్య మృతి చెందిన ఘటనను ప్రస్తావిస్తూ, పాదచారుల ప్రాణరక్షణ కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం అత్యవసరమని కార్పొరేటర్ స్పష్టం చేశారు. ప్రాజెక్టు ఆమోదం నుంచి నిర్మాణం ప్రారంభం వరకు ప్రక్రియను వేగవంతం చేయాలని, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ పూర్తయ్యే వరకు తాత్కాలిక భద్రతా చర్యలు అమలు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో డీఈ శ్రీకాంత్, ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్టు మల్లు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధికి విరాళం


- **జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి**

**ఎల్బీనగర్, విశాలభారతి:** మన్సూరాబాద్ డివిజన్, కాస్మోపాలిటన్ కాలనీలోని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి నాగోల్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ హాట్స్, సర్వే నెంబర్ 96/1లో ఉన్న పవిత్రమైన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ అభివృద్ధి కోసం తన స్వగృహంలో రూ. 50,000 విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు, సంప్రదాయాలకు ఎప్పుడూ ప్రాధాన్యం ఇస్తానని అన్నారు.కాలనీల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనతో పాటు దేవాలయాల సంరక్షణ, పునరుద్ధరణ కూడా సమాజ అభివృద్ధిలో కీలక భాగమేనన్న దృక్పథంతో ఈ విరాళాన్ని అందించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు కందుల సుధాకర్,బిజెపి నాయకులు గుండె కిరణ్ కుమార్, సౌరాల నవీన్ పాల్గొన్నారు.



## నిలువ నీడ కరువే

- **విద్యుస్తంభాల వలన చెట్లన్ని నరికివేతకు గురి**
- **ఇక మండల కేంద్రం అంతా ఎడారే**



**అశ్వాపురం, విశాలభారతి:** రోడ్ల విస్తరణ పనులలో భాగంగా అదనపు విద్యుత్ తంబాలు వేస్తున్న క్రమంలో అడ్డుగా వస్తున్న వృక్షాలన్నీ రంపపు కోతకు గురవుతున్నాయి. హరితహారం లో భాగంగా నాటిన చెట్లు కొన్ని అయితే దశాబ్దాల కాలం క్రితం తమ షాపుల ముందు నీడ కోసం వ్యాపారులు నాటుకున్న వృక్షాలు మరికొన్ని ఉన్నాయి. ఇలా ఏపుగా పెరిగి ఎంతోమంది సేద తీర్చుకునేందుకు దోహదపడిన పచ్చని చెట్లని పట్టణ సుందరీ కరణ పేరుతో నేలమట్టమవుతున్నాయి. రోడ్లు వెడల్పు చేస్తే వాహనాలకు సౌకర్యవంతంగా ఉండడంతో పాటు మండల కేంద్రం కూడా అందంగా తయారవుతున్నప్పటికీ ఏండ్ల నాటి చెట్లు పోతుంటే కొంత బాధగానే ఉందని పలువురు వ్యాపారులు అంటున్నారు.

వేసవి తాపానికి తట్టుకోవడం కష్టమే అంటున్న జనంరోడ్డు వెడల్పు పనులకు ముందు మండల కేంద్రంలో రోడ్డు కిరువైపులా అధిక సంఖ్యలో వేప వృక్షాలు ఉండేవి. అయితే గడిచిన ఏడాది సైడ్ డ్రైన్ పనులు చేపాడుతున్న సందర్భంలో తప్పని సరి పరిస్థితుల్లో కొన్ని వృక్షాలను తొలగించాల్సి వచ్చింది. ఇప్పుడు మరలా రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా విద్యుత్ స్తంభాలను వేస్తున్న క్రమంలో ఉన్న కొద్దిపాటి చెట్లు కూడా పూర్తిగా తొలగిస్తున్నారు. దీంతో రానున్న వేసవికాలంలో మండలంలోని ఇతర ప్రాంతాల నుంచి మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు, స్థానిక వ్యాపారులకు వేసవి తాపం నుండి ఈసారి ఇబ్బందులు తప్పేట్లు లేవని అనుకుంటున్నారు. వేసవి తాపం నుండి ప్రజలు సేద తీరేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తే బాగుంటుందని మండల ప్రజలు అంటున్నారు.

## కాంపెల్లిని కలిసిన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు మెంబర్లు



**పాల్వంచ, విశాలభారతి:** పాల్వంచ మండలంలో రెండవ విడత డిసెంబర్ 14వ తేదీన జరిగిన పంచాయతీ ఎన్నికలలో పాల్వంచ మండలంలోని సత్యనారాయణపురం గ్రామ పంచాయతీలో గెలుపొందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ జర్పుల సంధ్య, ఉప సర్పంచ్ వేముల నరేష్, వార్డు మెంబర్లు పసల దుర్గ, పసల భాస్కర్, అన్నం మంజుల ఈరోజు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ ను మర్యాద పూర్వకంగా కలిసి ఎన్నికలలో వారి గెలుపుకు కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారితో కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ ఈ పంచాయతీ ఎన్నికలలో సత్యనారాయణపురం గ్రామ పంచాయతీలో సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు ముగ్గురు వార్డు మెంబర్లు బిఆర్ఎస్ పార్టీ తరపున గెలిచి బిఆర్ఎస్ పార్టీ ఉనికిని చాటారని, భవిష్యత్తులో జరగబోయే ప్రతి ఎన్నికలలో ఈ గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఎక్కువ శాతం ఓట్లు వచ్చేలా కృషి చేయాలని, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు అందరూ గ్రామ అభివృద్ధికి కలిసి కట్టుగా కృషి చేయాలని, గ్రామంలోని సమస్యలను ఏ పార్టీకి చెందిన వారు తెలియజేసిన వాటి పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, గెలిచిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ జర్పుల సంధ్య, ఉప సర్పంచ్ వేముల నరేష్ లు మాట్లాడుతూ తాము గెలవడానికి బిఆర్ఎస్ పార్టీ పూర్తి సహాయ సహకారాలు అందించిందని, పార్టీ సహాయ సహకారాల వల్లనే తాము సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్ పదవులను కైవసం చేసుకున్నామని, తాము ఎల్లప్పుడూ బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతూ తమ గ్రామ పంచాయతీలోని పలు సమస్యలను రాజకీయాలకు అతీతంగా పరిష్కరిస్తామని, తమ గెలుపుకు సహకరించిన మాజీ మంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ బాధ్యులు వనమా వెంకటేశ్వరరావు గారికి, వనమా రాఘవేంద్రరావు గారికి, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ గారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నం ప్రభాకర్, వేముల ఐలయ్య, తోటలోహి సాయి, సత్య నారాయణపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో చారిత్రాత్మక పుస్తకం ఆవిష్కరణ



**పాల్వంచ విశాలభారతి:** నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ ఆధ్వర్యంలో చారిత్రాత్మక పుస్తకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ రచయిత సయ్యద్ నషీర్ అహ్మద్ రచించిన అల్లూరికి అండగా నిలిచిన ఫజుల్లా ఖాన్ - షేక్ మదీనా అనే పరిశోధనాత్మక పుస్తకాన్ని బుధవారం పాల్వంచ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంతపురి రాజు గౌడ్ పాల్వంచలోని ఓ హోటల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంతపురి రాజు గౌడ్ మాట్లాడుతూ చారిత్రాత్మక అంశాలతో కూడిన ఈ పుస్తకం పరిశోధకులకు, విద్యార్థులకు, భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఇలాంటి పుస్తకాలు సమాజానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. మహనీయుల జీవిత చరిత్రలను పుస్తక రూపంలో తీసుకువచ్చి వారి ధైర్యసాహసాలు, త్యాగాలను నేటితరానికి తెలియజేస్తున్న రచయిత సయ్యద్ నషీర్ అహ్మద్ సేవలు అభినందనీయమని ఆయన అన్నారు. గతంలో కూడా నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ ముస్లిం సహచరులు -అనుచరులు, పండిత్ రామ్‌ప్రసాద్ బిస్మిల్ -అష్ఫాఖుల్లా ఖాన్ "ఆధునిక భారతదేశపు తొలి ముస్లిం ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్" వంటి చారిత్రాత్మక పుస్తకాలను ఆవిష్కరించి విద్యార్థులకు పంపిణీ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్, జై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సయ్యద్ రషీద్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎండి. మంజూర్, పాల్వంచ కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి వేముల కొండలరావు, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బండి లక్ష్మణ్, పాండురంగాపురం పోస్టు మాస్టర్ బండి ఎల్లారావు, మలి దశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బుడగం నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ కళ్లెం



**విశాలభారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :** హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి బుధవారం డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను అధికారికంగా ప్రారంభించారు .ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీలోని రహదారుల దయనీయ స్థితిని ప్రత్యక్షంగా గమనించి, స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. డివిజన్‌లో ఎక్కడ సమస్యలు ఉన్నా వాటిని వెంటనే పరిష్కరించడం తమ బాధ్యత అని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని మౌలిక వసతులు కల్పించేందుకు సంబంధిత అధికారులతో కలిసి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతామని అన్నారు. ప్రజలు ఎప్పటికప్పుడు తమ సూచనలు, సమస్యలు తెలియజేస్తే వాటి పరిష్కారానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బృందావన్ కాలనీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మధురనగర్ కాలనీ అధ్యక్షులు అమల్, అయ్యా సంక్షేమ సంఘం సభ్యులు, బీజేపీ నాయకులు సురేష్‌రెడ్డి, శ్రీకాంత్, ప్రేమ్, అఖిలేష్, ప్రణవ్ తదితరులు పాల్గొన్నారు.

## బాకారం గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

- **1 వ వార్డు సభ్యులు కొంతం నాగేశ్వర్ రెడ్డి**
- **148 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపు**



**మొయినాబాద్, విశాలభారతి:** పంచాయతీ ఎన్నికలలో మొయినాబాద్ మండలంలోని బాకారం గ్రామపంచాయతీ ఎన్నికలలో 1 వ వార్డు సభ్యులుగా కొంతం నాగేశ్వర్ రెడ్డి భారీ విజయం సాధించారు, బుధవారం నాగేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... 148 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించిన, గ్రామపంచాయతీ ఎన్నికలలో నాపై ఉన్న నమ్మకంతో నన్ను వార్డు సభ్యునిగా గెలిపించిన గ్రామస్తులకు నాకు సహకరించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు, నాపై నమ్మకంతో విజయం చేకూర్చిన గ్రామస్తులకు రుణపడి ఉంటామన్నారు, బాకారం గ్రామాన్ని సర్పంచ్ తో కలిపి తిరుగులేని అభివృద్ధి చేస్తానని కొంతం నాగేశ్వర్ రెడ్డి తెలిపారు, భారీ మెజార్టీ అందించిన గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు, ఈ విజయం ఓట్లు వేసిన ప్రజలందరినీ అని హర్షం వ్యక్తం చేశారు,


## టాలెంట్ టెస్టుల్లో ఎస్ఆర్ఎం విద్యార్థుల ప్రతిభ



**కోదాడ, విశాలాభారతి:** కోదాడ పట్టణానికి చెందిన ఎస్ఆర్ఎం స్కూల్ విద్యార్థులు పలు టాలెంట్ టెస్టుల్లో ప్రతిభ కనబర్చారు. విజేతలను ఎంఈఓ సలీం షరీఫ్ బుధవారం అభినందించారు. కరస్పాండెంట్ కేశినేని శ్రీదేవి మాట్లాడుతూ రామానుజన్ టాలెంట్ టెస్ట్ వారు సూర్యాపేటలో నిర్వహించిన గణిత ప్రతిభా పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు సిద్దు, సాయి సంతోష్, హర్షిత్, అభిషేక్, ఆరాధ్యలు జిల్లా స్థాయిలో 1, 2, 3 ర్యాంకులు సాధించారన్నారు. సూర్యాపేటలో జరిగిన ఏ ఎస్ రావు టాలెంట్ టెస్టులో పి ఆశ్రిత, కారుణ్య శ్రీ, హిమానితారెడ్డిలు ప్రతిభ కనబర్చి సెకండ్ లెవల్ కు అర్హత సాధించారన్నారు. విజేతలకు కరస్పాండెంట్ కేశినేని శ్రీదేవి, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థిని సన్మానించిన వైసీపీ జిల్లా నాయకులు క్రిష్ణారెడ్డి

- **విద్యార్థికి ఆర్థిక సహాయం రూ10,000**
- **వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు క్రిష్ణారెడ్డి**



**మునుగోడు, విశాలభారతి:** రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ పరీక్షల్లో రాష్ట్ర స్థాయి 2.వ ర్యాంకు సాధించిన మునుగోడు పట్టణానికి చెందిన జర్నలిస్ట్ దుబ్బ విజయ భాస్కర్ రాధల కుమారుడు దుబ్బ సాయి శ్రీ వర్షిత్ ఆర్థిక సహాయం అందించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా నాయకులు. మునుగోడు మండల కేంద్రానికి చెందిన దుబ్బ సాయి శ్రీ వర్షిత్ ఈ ఏడాది విద్యా సంవత్సరం 2025 వృత్తి విద్య కోర్సు (మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్)లో 1000/991 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించిన సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి వీరాభిమాని నల్లగొండ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దైద కృష్ణా రెడ్డి పదివేల రూపాయలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరిక రాంబాబు,నరసింహ లు విద్యార్థి స్వగ్రామమైన మునుగోడు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చేరుకొని ఆర్థిక సహాయం అందించి శాలువాతో సన్మానించి అభినందించారు. మున్ముందు కూడా విద్యార్థికి పై చదువులకు ఏ అవసరం వచ్చినా కృష్ణారెడ్డి ముందు ఉంటాడని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు.

## 360 ఓట్ల భారీ మెజారిటీతో సర్పంచ్‌గా దిరావత్ వీరన్న ఎన్నిక



**మహబూబాబాద్ , విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలం చింతపల్లి గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని నమోదు చేసింది. కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన దిరావత్ వీరన్న 360 ఓట్ల భారీ మెజారిటీతో ప్రత్యర్థులపై స్పష్టమైన ఆధిక్యత సాధించి ప్రజల తీర్పును తనవైపు తిప్పుకున్నారు. ఎన్నికల ప్రచారం ప్రారంభం నుంచే గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, పారదర్శక పాలన వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన వీరన్నకు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు పలికారు. యువత, మహిళలు, రైతులు కాంగ్రెస్ అభ్యర్థికి అండగా నిలవడం ఈ విజయంలో కీలకంగా మారింది. ఫలితాలు వెలువడిన వెంటనే కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకుంటూ బాణాసంచా పేల్చారు. గ్రామంలో కాంగ్రెస్ జెండాలు ఎగిరిపడగా, నాయకులు, కార్యకర్తలు ఒకరినొకరు అభినందించుకున్నారు. ఈ విజయం చింతపల్లి గ్రామ అభివృద్ధికి నూతన దిశ చూపుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# పైసలు, మందు పంచినోడే మనోడు

- గ్రామపంచాయతీ ఎన్నికల్లో "పైసావసూల్" అన్న ఓటర్లు
- పంచాయతీ ఎన్నికలపై డబ్బు ప్రభావం
- జనరల్ స్థానాల్లో పోటీకి రూ.50 నుంచి కోటి ఖర్చు
- అంగ బలం కంటే ఆర్థిక బలం ఉన్నవారికే పార్టీల మద్దతు



**రంగారెడ్డి, విశాలభారతి:** రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో పాలకవర్గాల పదవీ కాలం ముగిసిన దాదాపు రెండేళ్ల తర్వాత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు నిర్ణయం తీసుకుంది. జిల్లాలోని షాద్ నగర్, రాజేంద్రనగర్, చేవెళ్లే కందుకూర్, ఇబ్రహీంపట్నం డివిజన్లలోని 526 గ్రామపంచాయతీలు,4668 వార్డులకు మూడు విడతలుగా 11, 14, 17 తేదీలలో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, టిఆర్ఎస్ ల మధ్య పోటీ నెలకొంది. అభ్యర్థుల ఎంపిక విషయంలో డబ్బు చాలా ప్రభావం చూపించింది. ఒకప్పుడు రాజకీయాల్లో బరిలో నిలిచే అభ్యర్థి వ్యక్తిత్వం, అతని రాజకీయ నేపథ్యం, గ్రామం కోసం అతను ముమ్ముందు ఏమేం చేయగలడన్న అంశాలను బేరీజు వేసుకొని ఓట్లు వేసేవారు. గతంలో పార్టీలు అలాగే ఆలోచించేవి. కానీ ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ప్రస్తుతం ఎన్నికల్లో బాగా ఖర్చు పెట్టే వారికే పార్టీలు కూడా జై కొడుతున్నాయి.

**జంపింగ్ జపాంగులు...**

గ్రామ పంచాయతీ ఎన్నికలలో పార్టీ గుర్తులు ఉండవు కనుక పలానా పార్టీ బలపరిచిన అభ్యర్థులు అని ప్రచారం చేసుకోవాల్సి వస్తుంది. దీంతో ఆశావాహులు ప్రధాన పార్టీల మద్దతు కోసం తీవ్రంగా కృషి చేశారు. ఒక పార్టీ మద్దతు ఒకరికి లభిస్తే అదే పార్టీలో పదవి పోటీ చేయాలని భావించిన అభ్యర్థులు వెంటనే పార్టీలు మారి ఇతర పార్టీల మద్దతుతో పోటీ చేశారు. ఇలా సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేసిన వారు కండువాలు మార్చిన ఘటనలు కోకొల్లలు.

**పైసలు,మందు పంచినోడే మనోడు**

ఎన్నికల సంఘం నిబంధనలు ఎలా ఉన్నా, ఎన్నికల్లో డబ్బు మందు ప్రభావం లేకుండా ఎన్నికలు ఎన్నికలు జరగవన్న సంగతి బహిరంగ రహస్యమే. జనరల్ స్థానాల్లో పోటీ చేసిన అభ్యర్థులు దాదాపు 50 లక్షల నుంచి కోటి రూపాయల వరకు కూడా ఖర్చు చేశారు. ఒక్కో దగ్గర పరిమితి కోటి రూపాయలు కూడా దాటింది.ఈ ఎన్నికల్లో గ్రామాలలో సర్పంచ్, వార్డు సభ్యులుగా బరిలో నిలిచిన అభ్యర్థులు ఓట్ల కోసం ప్రజల వద్దకు వెళ్ళి అభివృద్ధి చేస్తాం ఓటు వేయాలని అభ్యర్థిస్తే దానికి గ్రామాల్లో ఓటర్ల అనుసరించిన వైఖరితో అభ్యర్థులు తలలు పట్టుకున్నారు.అభివృద్ధి సంగతి తర్వాత ముందైతే మందు,పైసలు కావాల్సిందే అంటూ ఓటర్లు డిమాండ్ చేయడంతో అవాక్కుకావడం అభ్యర్థుల వంతు అయింది.గ్రామాలను అభివృద్ధి పథంలో నిలపాలని ఎంతో సదుద్దేశ్యంతో సర్పంచ్, వార్డు సభ్యులుగా బరిలో నిలిచిన అభ్యర్థులు కొంతమంది మద్యం,పైసల ముందు నిలువలేక ఓటమి పాలయ్యారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామాల్లోని ఓటర్లు "పైసావసూల్" అనడంతో అభ్యర్థులకు ఖర్చు తడిసి మోపడయ్యింది.ఇప్పుడు వున్న పరిస్థితిలు చూస్తే సామాన్యుడు రాజకీయం చేయడం సాధ్యమేనా అనే అనుమానం యువత, విద్యావంతులలో నెలకొంది.

## పాపిరెడ్డిగూడ ఉపసర్పంచ్‌గా తాండ్రజ్యోతి



**కేశంపేట, విశాలభారతి:** మండలపరిధిలోని పాపిరెడ్డిగూడ ఉపసర్పంచ్ గా తాండ్రజ్యోతినరేందర్ రెడ్డి ఎన్నికయ్యారు.ఈనెల 11న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చేవెళ్ల శశిరేఖయాదయ్య సర్పంచ్ గా గెలుపొందారు.పది వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు వార్డు సభ్యులుగా అధికసంఖ్యలో గెలుపొందారు. ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఆరోజు ఉపసర్పంచ్ ఎన్నిక వాయిదా పడింది.బుధవారం ఉపసర్పంచ్ ఎన్నిక కొరకు నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో సర్పంచ్,పది మంది వార్డు సభ్యులు హాజరయ్యారు.బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన వార్డు నెంబర్ మూడు నుండి ఎన్నికైన తాండ్రజ్యోతినరేందర్ రెడ్డిని ఉపసర్పంచ్ గా ఎన్నుకున్నారు.ఈ సమావేశమునకు ప్రిసైడింగ్ అధికారిగా మండల విద్యాధికారి చంద్రశేఖర్ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.రవిచంద్ర కుమార్ రెడ్డి , సీఐ నరహరి పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో భారీగా పోలింగ్

- అత్యధికముగా పోలింగ్ నమోదు అయిన గ్రామం బాలిజగూడ (94.91శాతం)
- అతి తక్కువ పోలింగ్ నమోదు అయిన గ్రామం అబ్దుల్లాపూర్ (60.87శాతం)



**విశాలభారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :** అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలోని గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం 14 గ్రామపంచాయతీల్లో 35,267 మంది ఓటర్లు ఉండగా, మధ్యాహ్నం 1 గంటల వరకు 27,302 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో మండల వ్యాప్తంగా 77.42 శాతం పోలింగ్ నమోదు అయింది. మండలంలో బాలిజగూడ గ్రామంలో అత్యధికంగా 94.91 శాతం పోలింగ్ నమోదైంది. గ్రామంలోని 688 మంది ఓటర్లలో 653 మంది ఓటు వేసి రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదు చేశారు. అలాగే గండిచెరువు (92.61శాతం), జాఫర్‌గూడ (89.81శాతం), చిన్నరవిర్యాల (89.33శాతం), పిగ్లిపూర్ (89.49శాతం) గ్రామాల్లో కూడా భారీ పోలింగ్ జరిగింది.అదే సమయంలో అబ్దుల్లాపూర్ గ్రామంలో అతి తక్కువగా 60.87 శాతం పోలింగ్ మాత్రమే నమోదైంది. ఈ గ్రామంలో 10,310 మంది ఓటర్లకు గాను 6,276 మంది మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించారు.ప్రజలు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి క్రమశిక్షణతో ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు అధికారులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. అధిక పోలింగ్ ప్రజాస్వామ్యంపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోందని అధికారులు తెలిపారు.

## పదవిని అలంకారప్రాయంగా భావించవద్దు

**జాగృతి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి**



**రంగారెడ్డి, విశాలభారతి:** గ్రామపంచాయతీ ఎన్నికలలో నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ సర్పంచ్ లు, వార్డ్ సభ్యులు పదవిని అలంకార ప్రాయంగా భావించకుండా ప్రజాసేవే పరమావధిగా పనిచేయాలని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు. బుధవారం తెలంగాణ మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా కందుకూరు మండలం పరిధిలోని తమ సొంత గ్రామం బాచుపల్లిలో కుటుంబ సభ్యులతో కలసి ఆయన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కొరకు పాటుపడాలని, గ్రామ అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ గ్రామం సమగ్ర అభివృద్ధి సాధించేలా పనిచేయాలని సూచించారు. కొత్తగా ఎన్నికైన పాలకవర్గం ఐక్యంగా ఆయా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

## ప్రశాంతంగా ఓట్ల పండుగ

- ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లు
- కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలిస్తున్న రాచకొండ సిపి సుధీర్ బాబు




**రాచకొండ, విశాలభారతి:** మూడో తుదివిడత స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఈరోజు రాచకొండ పరిధిలో మంచాల మండలంలోని అఘపల్లిలో జరుగుతున్న పోలింగ్ సరళిని రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్ పరిశీలించారు. రాచకొండలో భువనగిరి పరిధిలో గుండాల, మోటకొండూరు, చౌటుప్పల్, నారాయణపూర్ మోత్కూర్, అడ్డగూడూరు, కందుకూరు, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, మాడ్గుల్, గ్రీన్ ఫార్మా, మాడ్గుల్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో పోలింగ్ స్టేషన్ ల వద్ద ఎన్నికలు నడుస్తున్నాయి. దిన్ని దృష్టిలో ఉంచుకుని ఆంక్షలు విధిస్తున్నట్టు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. ఆయా పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో 163 బిఎన్ఎస్ (144 సెక్షన్) విధిస్తున్నట్టు వెల్లడించారు. ఓటింగ్ కేంద్రాలకు 200 మీటర్ల దూరంలో నలుగురికి మించి గుమిగూడరాదని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు, భద్రతాపరమైన ఏర్పాట్లను సమీక్షించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ.. ఎన్నికలు పూర్తి స్వేచ్ఛాయుతంగా వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని, పోలింగ్ ఐపోయి ఫలితాలు వచ్చేవరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అధికారులు అప్రతంగా ఉండాలని సూచించారు. ఎలాంటి చిన్న సంఘటన చోటు చేసుకున్నా వెంటనే కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలని సూచించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేసిన బీజేపీ నాయకులు




**రాజేంద్రనగర్, విశాలభారతి:** రాజేంద్ర నగర్ నియోజక వర్గ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయంలో డివిజన్ ల పునర్విభజన పేరుతో ప్రభుత్వం చేస్తున్న హిందూ వ్యతిరేక కుట్రలపై బీజేపీ సమర శంఖం కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేయడం జరిగింది. బీజేపీ పార్టీ ఆధ్వర్యం లో నిర్వహించిన మాహ ధర్నా కార్యక్రమంలో రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకులతో కార్యకర్తలతో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏదైతే ఈ మహానగరాన్ని శివారు ప్రాంతాల్లో ఉన్న మున్సిపాలిటీలను జిహెచ్ఎంసి లో విలీనం చేస్తూ ఈ మహానగరాన్ని 150 నుంచి 300 వార్డులుగా చేస్తూ ఇచ్చిన ఈ నోటిఫికేషన్ ను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈరోజు మనం చూస్తే డెమోక్రటిక్ గాని, జియోగ్రాఫికల్ గాని ఎటువంటి సిటిఫిక్ గానీ ఎటువంటి నిబంధన లేకుండా వార్డుల పునర్విభజన డెలిమిటేషన్ చేయడం జరుగుతుందన్నారు. మీరు చూస్తే రాజేంద్ర నగర్ నియోజకవర్గలోని నర్సింగ్ మున్సిపాలిటీలో దాదాపు 40 నుంచి 50 వేల ఓట్లు ఉన్న చోట మూడు డివిజన్ గా విభజించారన్నారు. మరియు జిహెచ్ఎంసి ప్రాంతంలో సుమారుగా 3 లక్షల ఓట్లు ఉన్న ప్రాంతంలో 5 డివిజన్ లను 7 డివిజన్ గా విభజించారని, అదే విధంగా శంషాబాద్ లో ఉన్న ప్రాంతాన్ని కేవలం 2 డివిజన్ లుగా చేస్తూ, మరియు ఆ చుట్టూ పక్కల ఏదైతే జలపల్లి మున్సిపాలిటీ ప్రాంతాని కేవలం 50 వేల ఓట్లు ఉన్న జలపల్లి 3 డివిజన్ లుగా చేయడం జరిగిందో కేవలం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మహా నగరాన్ని ఎంఐఎం పార్టీ దారాదత్తం చేసే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని పేర్కొనడం జరిగింది. అదే విధంగా మేమందరం బీజేపీ పార్టీ డిమాండ్ చేయడం ఏంటంటే ఏదైతే జిహెచ్ఎంసి వార్డుల పునర్విభజన విభజన చేయడం జరిగిందో ఎటువంటి సలహాలు సూచనలు తీసుకోకుండా ఈరోజు హైదరాబాద్ దారుసలం లో ఎంఐఎం పార్టీ కు దారాదత్తం చేయడానికి డెలిమిటేషన్ చేయడం జరిగిందని పూర్తి అర్థం అవుతుంది కాబట్టి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మహా నగరం లోని అన్ని మున్సిపాలిటీలలో ఈ ధర్నా కార్యక్రమంలో నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రాజేంద్ర నగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లా రెడ్డి, గోల్కొండ జిల్లా ఇంచార్జి . శ్రీధర్ , రంగా రెడ్డి జిల్లా కోశాధికారి కొంరయ్య, అత్తాపూర్ కార్పొరేటర్ మొండ్రా సంగీత గౌరీ శంకర్, అత్తాపూర్ డివిజన్, రాజేంద్ర నగర్ డివిజన్ అధ్యక్షులు విజయ్, డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్, మాజీ అధ్యక్షుడు అడికే జనార్ధన్, బబ్లూ, శ్రీకాంత్ రెడ్డి, ఏన్ను శంకర్ రెడ్డి, నిఖిల్, రామ రావు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.


## మహిమ గల పుణ్యక్షేత్రం పాల్వంచ అయ్యప్ప స్వామి దేవాలయం



**పాల్వంచ, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలో ఎంతో మహిమ గల పుణ్యక్షేత్రాలు పుణ్యక్షేత్రాల్లో అతి ముఖ్యమైనది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ డివిజన్ నందు గల అయ్యప్పస్వామి దేవాలయం ఈ అయ్యప్ప స్వామి దేవాలయం పాల్వంచ నుండి భద్రాచలం వెళ్లే జాతీయ ప్రధాన రహదారి పక్కన నిర్మించబడి ఉన్నది. అయ్యప్ప స్వామి దేవా లయం ఉమ్మడి తెలుగు రాష్ట్రా లలో ఉన్న ద్వారపూడి కత్తిపూడి ల లో నిర్మించిన అయ్యప్ప స్వామి దేవా లయ నిర్మాణం కంటే ముందుగానే నిర్మించబడి నది. అయ్యప్ప స్వామి దీక్ష తీసుకున్న భక్తులు ఎంత నిష్టగా భక్తిశ్రద్ధలతో పూజలు చేసి తమ ఇరుముడి కార్యక్రమానికి తప్పనిసరిగా శబరి మళయ్ లో ఉన్న ప్రధాన దేవాలయం దర్శనానికి వెళ్తున్నారు.ఇది సరైన విధానం. ఎన్నో కష్టనష్టాలతో స్వామివారి మీద భక్తితో,ప్రేమ తో నిష్ఠ గా మాల ధరించే అయ్యప్ప స్వామి మాల దీక్షాపరులు ఎన్నో వ్యయ ప్రయాసలను ఎదురుకుంటూ ఎంతో సుదూరమైన అయ్యప్ప స్వామి నామాలను స్మరించుకుంటూ కేరళ రాష్ట్రంలోని శబరి మళయ్ లో ని ప్రధాన అయ్యప్ప స్వామి దేవాలయం దర్శించుకొని తిరుగు ప్రయాణం లో పూర్తి భక్తి భావన తో తిరిగి స్వస్థలాలకు చేరుకుంటారు. ఈ విధానం అయ్యప్ప స్వామి భక్తుల కు ఎంతో శ్రేష్టం, శుభం. అలాగే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నే అత్యంత మహిమన్విత అయ్యస్వామి దేవాలయాల్లో అతి ముఖ్య మైన దేవాలయం మన పాల్వంచ పట్టణం లో నిర్మించిన అయ్యప్ప స్వామి దేవాలయం.ఈ దేవాలయం సుమారు 45 సంవత్సరాల క్రితమే నిర్మించారు. ప్రతిరోజు సుమారుగా 1000 మందికి నిత్య అన్నదానం కార్యక్రమం జరుగుతూ ఉంటుంది. ఈ మధ్య కాలం లో దేవాలయన్ని ఆధునిక కరించి సర్వాంగాసుందరంగా ముగ్ధ మనోహరం గా నిర్మించారు.ఈ ఆలయం లో ప్రవేశించిన భక్తులకు ఎదో తెలియని గొప్ప అనుభూతి ని అందిస్తుందని భక్తులు ఎంతో సంతోషం గా చేప్తారు. ఇలాంటి దేవాలయా నికి దేవదేవుడు ఐన అయ్యప్ప స్వామి మహిమ ఎంతో ఉందని ఆలయ పూజారి తెలిపారు. ఇక్కడ నిర్మించిన అయ్యప్ప స్వామి దేవా లయం పూర్తి గా శబరి మల అయ్యప్ప స్వామి దేవాల యాన్ని పోలి ఉంటుందని అక్కడ ఉన్నట్లు గా ఇక్కడ కూడా 18 పడి మెట్లను నిర్మించారు. ఈ ఆలయా న్ని పాల్వంచ పుర ప్రముఖులు, భక్తులు,తమ తోచిన రీతిలో ఆర్థిక సహాయం అందించి నిర్మించారు. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో నంబూద్రి అయ్య వార్ల చేత ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.అందు వల్ల ఈ ఆలయానికి పేరు ప్రఖ్యతాలు, మహిమ కలిగి ఉన్నది. కావున ఇంత టి ఘన చరిత్ర కలిగిన దేవ దేవు డైన అయ్యప్ప స్వామి దేవాలయాన్ని దర్శించి తరించ గలరు. అయ్యప్ప మాల స్వీకరించే భక్తులు ఈ ఆలయం నందు స్వీకరించ వచ్చు. అలాగే భక్తులు ఇరుముడి కార్యక్రమా లను ఇక్కడ నిర్వహించకో వచ్చు. అందు బాటు లో ఆలయ పూజారు లు ఉంటారు.ఉభయ తెలుగు రాష్ట్రాల అయ్యప్ప మాల దీక్ష పరులు ఇక్కడ ఇరు ముడి కార్యక్రమం నిర్వహించకో వచ్చు. ఆలయ పరిసరాలు కూడా చాలా పరిశుభ్రం గా ఉంటాయి. కావున భక్తులు ఈ ఆలయా న్ని దర్శించి తరించ గలరు అలాగే దేవాలయా అభివృద్ధి కి భక్తులం దరు కృషి చేయాలనీ పూజారి కోరారు.

## సంక్షేమ పథకాలతోనే కాంగ్రెస్ సర్పంచులు గెలుపొందుతున్నారు

- రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు మొత్కుపల్లి రాములు



**మొయినాబాద్, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే అధిక స్థానంలో గెలుపొందుతూ ప్రజలకు సేవ చేయాలన్న దృక్పథంలో ఉన్నారని రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు మొత్కుపల్లి రాములు అన్నారు. బుధవారం మండల పరిధిలోని మొత్కుపల్లి గ్రామంలో గ్రామ సర్పంచిగా గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సంపూర్ణ రాములును వివిధ గ్రామాల నుంచి గెలుపొందిన సర్పంచులు అభిమానులు నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఆమెను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు రాములు పాల్గొని సర్పంచిని అభినందిస్తూ సన్మానించారు. ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే సర్పంచుల గెలుపుకు నినాదమని సూచించారు. వచ్చే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సాగుతుందని ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిగూడా సుజాత, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## హస్తం తోటలో.. విరబూసిన గులాబీ

- చదువుకు పట్టం కట్టిన వార్డు ప్రజలు
- వార్డు అభివృద్ధి చేసి ... ప్రజల రుణం తీర్చుకుంటా



**మునుగోడు, విశాలభారతి:** మండలంలో కాంగ్రెస్ పార్టీకి కంచుకోట లాంటిది చీకటి మామిడి గ్రామం.. ఈ కోటను ఢీకొట్టే సవాలు చేసి ప్రతిసారి ప్రత్యార్థులు పరాజయం పొందుతున్నారు... ఈసారి కూడా అదే పరిస్థితి ఉన్నప్పటికీ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జీడిమడ్ల జలంధర్ మాత్రం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జీడిమడ్ల సైదులు కి గట్టి పోటీని ఇచ్చి బీసీల ఓటు బ్యాంకు చీల్చారు.. రాజీవ్ నగర్ కాలనీ, ఎస్సీ కాలనీ లోనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆధిక్యత చూపారు. మిగతా వార్డులలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థికి ప్రజలు ఓటు వేసి మొగ్గు చూపించారు... అయినా సరే కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి విజయకేతనం ఎగరవేశారు. గ్రామంలో 10 వార్డులు ఉంటే అందులో 9 వార్డులు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది... కానీ ఒక్క వార్డు మాత్రం ఓటర్లు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి ఊపిరి పోయడంతో హస్తం తోటలో విరబూసిన గులాబీల వికసించినట్లు అయ్యింది. ఈనెల 11న జరిగిన ఎన్నికల్లో ఆకాశం నుంచి ఊడి పడినట్లుగా గులాబీ జెండాతో ఒకటో వార్డు అభ్యర్థి చింతల లోకేష్ తన ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై 21 ఓట్ల మెజారిటీతో మెరిసిందు.. అయితే వార్డు ప్రజలు మాత్రం లోకేష్ బీ.టెక్ చదువుకున్నాడని వార్డులో ఏ సమస్య వచ్చినా అధిగమించే శక్తి ఉందని వార్డును అభివృద్ధి చేస్తాడని ఓట్లు వేసి గెలిపించామని తెలిపారు.

**వార్డు అభివృద్ధి చేసి.. రుణం తీర్చుకుంటా ...వార్డు సభ్యులు చింతల లోకేష్**

గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో నా వంతు పాత్ర పోషిస్తానని సిసి రోడ్ల, డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. దోమల బారిన పడకుండా ప్రజలు అనారోగ్యం పాలు కాకుండా మురికి కాలువలను శుభ్రం చేయిస్తానని అన్నాడు. బిఆర్ఎస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సహకారంతో వీధి దీపాలు వెలిగిస్తానని నా వార్డులో చేసే సేవలను చూసి మిగతా 9 వార్డుల ప్రజలు గులాబీ పార్టీ వైపు అడుగులు వేసేలా చూస్తానన్నారు. రానున్న రోజుల్లో 10 వార్డులు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలిచే విధంగా ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు.

## వినియోగదారుల మన్నలను పొందాలి

- వెంకటాద్రి జువెల్లెర్స్ షోరూంని ప్రారంభించిన బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు అంతటి విజయ్



**విశాలాభారతి, సూర్యాపేట:** వినియోగదారులకు నాణ్యమైన బంగారాన్ని అందించి వారి మన్ననలను పొందాలని సూర్యాపేట బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు అంతటి విజయకుమార్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పూల సెంటర్ లో శ్రీ వెంకటాద్రి జ్యువెలరీ షాపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గత 15 సంవత్సరాల నుండి ఈ వ్యాపారంలో వినియోగదారులకు సర్వీస్ అందిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో బంగారం వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు మామిడి నాగ వెంకట హరీష్‌కుష్మిత మాట్లాడుతూ. మా కస్టమర్లకు ఎప్పటికప్పుడు నూతన మోడల్స్, నాణ్యత, మన్నికతో బంగారు, ఆభరణాలను అందిస్తామని తెలిపారు. బంగారు షాపు ఓపెనింగ్ కి వచ్చిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ సింహాద్రి, ట్రెజరర్ బూర్లే మధు, మామిడి శ్రీనివాస్, రాచకొండ శ్రీనివాస్, వెంకట రవితేజ, లోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## అల్పాహార వితరణ

- రిటైర్డ్ ఉద్యోగుల సంఘం




**తిరుమలగిరి, విశాలభారతి:** పెన్షనర్స్ పితామహుడు డిఎస్ నకారా ఆరోజు చేసిన కృషి వల్ల పెన్షనర్లు హాయిగా జీవిస్తున్నారని, పెన్షన్ అనేది ఉద్యోగి హక్కు అని, అది ప్రభుత్వం పెట్టే బిక్ష కాదని చారిత్రాత్మకమైన తీర్పు వెలువడిన రోజని, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు సంకేపల్లి విటల్ రెడ్డి, బన్వరి నర్సయ్య తెలిపారు. ఈ మధ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షనర్ల వ్యతిరేక విధానాలు తీసుకుంటున్నాయని, వాటిని విడనాడి పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని వారు తెలిపారు. తిరుమలగిరి చౌరస్తాలో బుధవారం జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా ఆ సంఘ ఆధ్వర్యంలో ప్రజలకు, ప్రయాణికులకు అల్పాహార వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు మందడి పద్మా రెడ్డి సారంగుల నర్సయ్య, మండల శాఖ అసోసియేట్ అధ్యక్షులు చెట్టిపల్లి మల్లయ్య, ఉపాధ్యక్షులు సంకేపల్లి సత్తిరెడ్డి, సహాయ కార్యదర్శి కునుసోతు రాములు, ప్రచార కార్యదర్శి కేసిడి రామిరెడ్డి, పందిరి సత్యనారాయణ, పి వై దేవకుమార్, సంకేపల్లి సులోచన తదితరులు పాల్గొన్నారు. చింతపల్లి గ్రామపంచాయతీలో కాంగ్రెస్ ఘన విజయం.

# ఒక్క ఫొటోతో సోషల్ మీడియా షేక్..

టాలీవుడ్‌లో సహజమైన నటనకు పెట్టింది పేరు నివేథా థామస్. 'నాని జెంటిల్‌మన్', 'నిన్ను కోరి', 'వకీల్ సాబ్', '35' వంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఈ మలయాళ కుట్టి సోషల్ మీడియాలో అంత యాక్టివ్‌గా ఉండకపోయినా.. అప్పుడప్పుడు పెట్టే పోస్టులు మాత్రం ఓ రేంజ్‌లో వైరల్ అవుతుంటాయి. తాజాగా నివేథా తన సోషల్ మీడియా ఖాతాలో శారీలో ఒక సరికొత్త ఫొటోను షేర్ చేసింది. ఇందులో ఆమె లుక్ చాలా డిఫరెంట్‌గా, క్లాసీగా ఉంది. ఎప్పుడూ పద్ధతిగా కనిపించే నివేథా, ఈ ఫొటోలో కూడా ట్రెడిషనల్ లుక్‌లో అదరగొడుతుంది. ఈ ఫొటో చూసిన అభిమానులు "అందానికే అసూయ పుట్టేలా ఉంది", "నేచురల్ బ్యూటీ అంటే నీదే" అంటూ పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. పోస్ట్ చేసిన కొద్ది నిమిషాల్లోనే వేల సంఖ్యలో లైకులు, షేర్లు రావడంతో ఈ ఫొటో ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది.



# భారీగా డ్రాప్ అవుతున్న అఖండ 2 వసూళ్లు..

నందమూరి బాలకృష్ణ కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో తెరకెక్కిన పాన్ ఇండియా చిత్రం 'అఖండ 2: తాండవం' డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మొదట డిసెంబర్ 5న విడుదల కావాల్సిన ఈ సినిమా అనుకోని అవాంతరాల కారణంగా వాయిదా పడింది. అయినప్పటికీ సినిమాపై నెలకొన్న అంచనాలు మాత్రం ఏమాత్రం తగ్గలేదు. బాలకృష్ణ – బోయపాటి శ్రీను కాంబినేషన్‌కు ఉన్న క్రేజ్, గతంలో వీరి కలయికలో వచ్చిన 'అఖండ' సూపర్ హిట్ కావడంతో, దీనికి సీక్వెల్‌గా తెరకెక్కిన 'అఖండ 2'పై మొదటినుంచి భారీ హైప్ ఏర్పడింది. విడుదల అనంతరం సినిమాకు మిక్స్‌డ్ టాక్ వచ్చినప్పటికీ, తొలి రోజుల్లో బాక్సాఫీస్ వద్ద గట్టి వసూళ్లు రాబట్టింది.సాక్‌నిల్క్ నివేదికల ప్రకారం, 'అఖండ 2: తాండవం' తొలి రోజు రూ.22.5 కోట్ల నెట్ వసూలు చేసింది. ప్రీమియర్లతో కలిపి మొత్తం రూ.30 కోట్లకు పైగా వసూలు చేసి బాలయ్య బాక్సాఫీస్ స్టామినాను మరోసారి నిరూపించింది. మూడో రోజు వరకు వసూళ్లు బాగానే కొనసాగినప్పటికీ, నాలుగో రోజు కలెక్షన్లలో భారీగా తగ్గుదల కనిపించింది. నాలుగో రోజు పాన్ ఇండియాలో కేవలం రూ.5.45 కోట్ల నెట్ వసూలు చేయగా, మూడో రోజు వచ్చిన రూ.15.1 కోట్లతో పోలిస్తే దాదాపు 64.24 శాతం డ్రాప్ నమోదైంది. వీకెండ్ పూర్తవడంతో ఈ స్థాయిలో పడిపోవడం ఊహించినదేనని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం, తదుపరి రోజు సినిమా కేవలం రూ.0.89 కోట్లు మాత్రమే రాబట్టింది. ఇప్పటివరకు మొత్తం రూ.67.39 కోట్ల నెట్ వసూలు చేసినట్లు అంచనా.





# నటి శిల్పా శెట్టి రెస్టారెంట్‌పై పోలీసు కేసు..

బాలీవుడ్ నటి శిల్పా శెట్టికి చెందిన ప్రముఖ రెస్టారెంట్ 'బాస్టియన్' బెంగళూరుపై కేసు నమోదైన విషయం తెలిసిందే. అనుమతించిన సమయం కంటే ఎక్కువసేపు కార్యకలాపాలు నిర్వహించడంతో పాటు, అర్ధరాత్రి పార్టీలకు అనుమతించి నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను బెంగళూరు పోలీసులు ఈ రెస్టారెంట్‌పై ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేశారు. అయితే రెస్టారెంట్‌పై కేసు నమోదు చేయడంపై శిల్పశెట్టి తీవ్రంగా స్పందించింది. ఈ రెస్టారెంట్‌పై వచ్చిన వార్తలను శిల్పా శెట్టి ఖండిస్తూ.. బుధవారం సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది."తమపై తమ రెస్టారెంట్‌పై వస్తున్న ఆరోపణలన్నీ పూర్తిగా నిరాధారమైనవని. కొందరూ కావాలనే తమ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి ఈ వివాదానికి క్రిమినల్ రంగు పూస్తున్నారు. ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ ఇప్పటికే తాము హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశాము. ప్రస్తుతం ఈ విషయం కోర్టు పరిధిలో ఉన్నందున మీడియా సంస్థలు సంయమనం పాటించాలని ఆమె కోరారు. తాము దర్యాప్తుకు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నామని, దేశ న్యాయవ్యవస్థపై తమకు పూర్తి నమ్మకం ఉందని" శిల్పా శెట్టి పేర్కొన్నారు. బిజినెస్‌మెన్ రంజిత్ బింద్రా స్థాపించిన 'బాస్టియన్ హాస్పిటాలిటీ'లో 2019లో పెట్టుబడి పెట్టిన శిల్పా శెట్టికి ఇందులో 50 శాతం భాగస్వామ్యం ఉంది. బెంగళూరులో అత్యంత ఖరీదైన పబ్‌లలో ఒకటిగా పేరొందిన బాస్టియన్, ఇప్పుడు వరుస వివాదాలతో వార్తల్లో నిలిచింది.



# AI దుష్ప్రచారంపై శ్రీలీల విజ్ఞప్తి..

టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ శ్రీలీల మరోసారి వార్తల్లో నిలిచింది. ఈసారి సినిమా అప్డేట్‌తో కాదు, సోషల్ మీడియాలో ఆమె చేసిన ఓ భావోద్వేగ పోస్ట్ కారణంగా చర్చకు వచ్చింది. కృత్రిమ మేధస్సు (AI) పేరుతో సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారం, అభ్యంతరకర వీడియోలు, ఫొటోలు, ట్రోలింగ్ కంటెంట్‌పై ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. రెండు చేతులు జోడించి చేసిన ఆమె విజ్ఞప్తి ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది.'పెళ్లి సందడి' సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయమైన శ్రీలీల, తొలి సినిమాతోనే యువ ప్రేక్షకులను ఆకట్టుకుంది. అతి తక్కువ సమయంలోనే వరుస అవకాశాలు అందుకుంటూ స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన ఆమె, ఒకేసారి తొమ్మిది సినిమాలకు సైన్ చేసి ఇండస్ట్రీలో రికార్డ్ సృష్టించింది. సక్సెస్, ఫెయిల్యూర్ అనే తేడా లేకుండా కెరీర్‌ను దూకుడుగా ముందుకు తీసుకెళ్తూ, ఇటీవల బాలీవుడ్‌పై కూడా దృష్టి పెట్టింది.అయితే ఇటీవల సోషల్ మీడియాలో ఏఐ పేరుతో వైరలవుతున్న కొన్ని అభ్యంతరకర కంటెంట్ తనను తీవ్రంగా కలచివేశాయని శ్రీలీల వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఆమె చేసిన పోస్ట్‌లో, "నేను రెండు చేతులు జోడించి ప్రతి సోషల్ మీడియా యూజర్‌ను వేడుకుంటున్నాను. ఏఐతో క్రియేట్ చేసిన అభ్యంతరకర, అసభ్యకర కంటెంట్‌కు సపోర్ట్ చేయకండి. టెక్నాలజీ అభివృద్ధి మన జీవితాలను సులభతరం చేయడానికి ఉండాలి కానీ, వాటిని మరింత సంక్లిష్టం చేయడానికి కాదు" అంటూ హెచ్చరించారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.